విశాలాంధ్ర

ప్రకాశం
బాపట్ల

గురువారం 04 ఏప్రిల్ 2024 8 పేజీలు

అందరి దృష్టి దర్శి వైపే

- తొలిసారిగా టీడీపీ నుంచి మహిళ పోటీ
- దర్శిలో అధికార ప్రతిపక్షం ఇరువురు వైద్యులే
- ఇద్దరిది రాజకీయ కుటుంబ నేపథ్యం
- నేడు దర్శిలో అడుగుపెట్టనున్న 'లక్ష్మి'
- ఇప్పటికే ప్రచారంలో ముందున్న 'బూచేపల్లి'
- గెలుపుపై ఎవరి ధీమా వారిదే
- లక్ష్మీ దర్శికి వస్తున్న సందర్భంగా భారీ స్వాగత ఏర్పాట్లు

గొట్టిపాటి లక్ష్మి

బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి

విశాలాంధ్ర బ్యూరో-ఒంగోలు : జిల్లాలో దర్శి నియోజకవర్గం మొదటి నుంచి రసవత్తరంగా మారింది. అధికార ప్రతిపక్ష పార్టీల అభ్యర్థుల ఎంపిక దగ్గర నుండి అభ్యర్థుల ఖరారు వరకు అందరినోట నానిన దర్శి చివరకు తెలుగుదేశం, వైకాపా నుంచి బరిలో నిలిచిన ఇద్దరు వైద్యులు కావడం ఇద్దరి రాజకీయ కుటుంబ నేపథ్యం నుంచి వచ్చినవారు కావడం విశేషం. గెలుపుపై ఎవరి ధీమా వారు వ్యక్తం చేస్తుండగా తెలుగుదేశం, జనసేన, బీజేపీ కూటమి అభ్యర్థిగా తెలుగుదేశం పార్టీ నుంచి డాక్టర్ లక్ష్మి నేడు దర్శిలో అడుగుపెట్టనున్నారు. ఇందుకు సంబంధించి భారీ ఏర్పాట్లు చేశారు. వేలాదిమంది టీడీపీ, జనసేన, బీజేపీ శ్రేణులు స్వాగతం పలికేందుకు సంసిద్ధులయ్యారు. ఇప్పటికే వైకాపా నుంచి పోటీలో ఉన్న బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి ఒకదఫా ఎన్నికల ప్రచారం పూర్తి చేసుకున్నారు. ప్రస్తుతం తెలుగుదేశం కూటమి నుంచి బరిలో దిగిన గొట్టిపాటి లక్ష్మి నేటి నుంచి దర్శిలో విస్తృత ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నారు. నిన్న మొన్నటి వరకు టీడీపీలో దర్శి టిక్కెట్టుపై తర్జన బర్జనపడ్డ అధిష్టానం చివరకు రాజకీయ కుటుంబ నేపథ్యం నుంచి గుర్తింపు పొందిన ప్రజా వైద్యురాలు గొట్టిపాటి లక్ష్మిని తెలుగుదేశం పార్టీ రంగంలోకి దించింది. దర్శి నియోజకవర్గంలో ఓటర్ల నాడికంటే విజయకేతనం ఎగురవేసేలా పల్నాడు జిల్లా నరసరావుపేటలో వైద్యురాలుగా సేవలందిస్తున్న డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి బూచేపల్లిని ఢీ అంటే ఢీ కొట్టేందుకు సిద్ధమైంది. లక్ష్మితాత గొట్టిపాటి హనుమంతరావు మాజీ మంత్రి. జిల్లా పరిషత్ చైర్మన్‌గా ఉమ్మడి ప్రకాశం జిల్లాకు సేవలందించారు. లక్ష్మి తండ్రి గొట్టిపాటి నరసయ్య ఎమ్మెల్యేగా తనదైన సేవాగుణంతో ప్రజా మన్ననలు పొందారు. లక్ష్మి బాబాయి గొట్టిపాటి రవికుమార్

మిగతా 2 లో ...

నిబంధనలకు అనుగుణంగా నామినేషన్లు దాఖలు చేయాలి

కలెక్టర్ రంజిత్ భాష

విశాలాంధ్ర - చీరాల : సాధారణ ఎన్నికలలో నామినేషన్ వేసే అభ్యర్థులు ఎన్నికల నిబంధనలపై అవగాహన ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి.రంజిత్ బాషా తెలిపారు.గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల నాయకులతో బుధవారం స్థానిక కలెక్టర్ ఛాంబర్‌లో ఆయన సమావేశమయ్యారు. నామినేషన్ ప్రక్రియ ఈనెల 18వ తేదీ నుంచి 25వ తేదీ వరకు కొనసాగుతుందని జిల్లా ఎన్నికల అధికారి చెప్పారు. బాపట్ల పార్లమెంట్ నియోజకవర్గం ఎస్సీ రిజర్వ్ అయినందున ఎస్సీ అభ్యర్థులు నామినేషన్లను మాత్రమే స్వీకరిస్తామన్నారు. అసెంబ్లీ నియోజకవర్గాలలో వేమూరు నియోజకవర్గం ఎస్సీ రిజర్వ్ అయినందున ఎస్సీ అభ్యర్థుల నామినేషన్లను మాత్రమే స్వీకరిస్తామని తెలిపారు.నామినేషన్ వేసే అభ్యర్థులు సెక్యూరిటీ డిపాజిట్ కింద రూ.25 వేలు డిపాజిట్ చేయవలసి ఉండగా, ఎస్సీ రిజర్వ్ అభ్యర్థులకు 50 శాతమే డిపాజిట్

మిగతా 2 లో ...

కృష్ణ పెన్నా ప్రాంతీయ కమిటీ సభ్యురాలుగా బొందిల శ్రీదేవి

విశాలాంధ్ర-ఒంగోలు : ఒంగోలు లోని జనసేన పార్టీ కార్యాలయంలో ఇటీవల కృష్ణ పెన్నా ప్రాంతీయ కమిటీ సభ్యురాలుగా బొందిల శ్రీదేవి నియమితులు అయ్యారు. ఈ సందర్భంగా వీర మహిళల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి అభినందనలు తెలియజేయడం జరిగింది,ఈ సందర్భంగా వీర మహిళలు మాట్లాడుతూ 2019 ఎన్నికల్లో ఒంగోలు అభ్యర్థి అయిన రియాజ్ కోసం తను వంతు ప్రచారం చేశారని, ఆ తర్వాత పార్టీ పిలిపించిన కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొనేవారు అని, ఈ ఎన్నికల్లో కూడా శ్రీదేవి వారి కమిటీ జనసేన అభ్యర్థుల గెలుపు కోసం పాటుపడాలని ఆకాంక్షించారు, అలానే రానున్న రోజుల్లో శ్రీదేవి మరింత ఉన్నతమైన పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా జనసేన పార్టీ జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు చిట్టెం ప్రసాద్,ప్రకాశం జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి కళ్యాణ్ ముత్యాల, ప్రకాశం జిల్లా జనసేన పార్టీ ప్రచార కమిటీ కోఆర్డినేటర్ జాడ బాల నాగేంద్ర,ఒంగోలు నగర జనసేన పార్టీ ఉపాధ్యక్షులు పిల్లి రాజేష్, ఒంగోలు నగర జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శులు పల్ల ప్రమీల, రాఘవ చంగలశెట్టి, ఒంగోలు నగర జనసేన పార్టీ కార్యదర్శులు ఆకుపాటి ఉష, మాదాసు సాయి, ఒంగోలు నగర జనసేన పార్టీ సంయుక్త కార్యదర్శి సుంకర కళ్యాణి,30వ డివిజన్ అధ్యక్షులు గలగల పవన్,28వ డివిజన్ అధ్యక్షులు ఆలా నారాయణ తదితరులు పాల్గొన్నారు.

ప్రచారంలో దూసుకుపోతున్న ఎమ్మెల్యే అభ్యర్థి సతీమణి కల్పనారెడ్డి

విశాలాంధ్ర-గిద్దలూరు : వైఎస్ఆర్సిపి అభ్యర్థి కుందూరు నాగార్జునరెడ్డి సతీమణి ప్రచారంలో దూసుకుపోతోంది. పలు ప్రాంతాల్లో ఇప్పటికీ ఆమె ప్రతిరోజు ఉదయం సాయంత్రం ప్రచారం కొనసాగిస్తున్నారు. ఆమె వెంట పలువురు వైఎస్ఆర్సిపి మహిళ నేతలు హాజరవుతున్నారు. ఈ నేపథ్యంలోనే బుధవారం ఉదయం గిద్దలూరు టౌన్ లోని పాములపల్లి రోడ్డు 16 వ వార్డులో ప్రచార పర్యటనలో భాగంగా ప్రచారం కొనసాగిస్తున్న కల్పనా రెడ్డికి పెళ్లికూతురికి మంగళ స్నానం చేస్తున్న కుటుంబ కనిపించింది. ఎమ్మెల్యే అభ్యర్థి సతీమణి వెంటనే కుటుంబ సభ్యులతో కలిసి నూతన వధువుకు మంగళ స్నానం చేయించి ఆశీర్వదించారు. (ప్రతి ఒక్కరితో తమ కుటుంబ సభ్యులలాగా కలిసిపోయే తత్వం కల్పనారెడ్డిలో ఉందని పలువురు కొనియాడారు.

కాంగ్రెస్‌లోకి అజితారావు

విశాలాంధ్ర-ఒంగోలు : హైదరాబాద్‌లోని పీసీసీ అధ్యక్షురాలు షర్మిలారెడ్డి సమక్షంలో యర్రగొండపాలెం టీడీపీ తరుపున 2014,2019 ఎన్నికలలో పోటీచేసిన బూదాల అజితా రావు కాంగ్రెస్ పార్టీలో చేరారు. యర్రగొండపాలెం నియోజకవర్గంలో పార్టీ తరుపున పోటీచేయడానికి అవకాశం కల్పించాలని కోరారు. దానికి షర్మిలారెడ్డి సుముఖత వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఈదా సుధాకరరెడ్డి పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే వైసీపీ ధ్యేయం

అన్నా కృష్ణచైతన్య

విశాలాంధ్ర- మార్కాపురం : పజా సంక్షేమమే ధ్యేయంగా ముందుకెళ్తున్న వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి అన్నా రాంబాబులను మే 13న జరుగు ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆ పార్టీ యువనేత డాక్టర్ అన్నా కృష్ణచైతన్య ఓటర్లకు పిలుపునిచ్చారు. చెవిరెడ్డి, అన్నాల విజయాన్ని కాంక్షిస్తూ ఆయన బుధవారం పట్టణంలోని ఎస్సీబీసీ కాలనీలో విస్తృతంగా ప్రచారం నిర్వహించి ఓటర్లను కలుసుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ అన్నా క్రిష్ణచైతన్య మాట్లాడుతూ వెనుకబడిన పశ్చిమ ప్రాంతాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి ఉన్నారని అందువల్లనే ఈ ప్రాంతంపై ప్రత్యేక దృష్టి పెట్టారని అన్నారు. 500 కోట్ల రూపాయల నిధులతో మెడికల్ కళాశాలను ఏర్పాటు చేయడం జరిగిందని, అలాగే అర్హులైన పేదలందరికీ జగనన్న కాలనీల క్రింద నివాసాలను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో జరగని విధంగా అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను రాష్ట్ర ముఖ్య మంత్రి జగన్మోహన్‌రెడ్డి ఏపీలో అమలుపరుస్తున్నారని దీంతో అన్ని వర్గాల ప్రజలు పూర్తిస్థాయిలో సంతృప్తితో ఉన్నారని అన్నారు. అమ్మఒడి, విద్యాదీవెన, నాడు-నేడు పథకాల ద్వారా కార్పొరేట్ సంస్థలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్ది పేద విద్యార్థులను ఉన్నత విద్యావంతులుగా తయారు చేస్తున్న ప్రభుత్వం వైసీపీ అని అన్నారు. నిస్వార్థ రాజకీయాలు, విలువలతో కూడిన సేవతో ఎన్నికల్లో పోటీ చేస్తున్న వైసీపీ ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి అన్నా రాంబాబులను ఆదరించాలని వైసీపీ యువ నాయకులు డాక్టర్ అన్నా క్రిష్ణచైతన్య ప్రజలను కోరారు. రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ ఎం షంషీర్‌అలీబేగ్ మాట్లాడుతూ గతంలో అట్టడుగు వర్గాలను ముఖ్యంగా మైనార్టీలను ఓటుబ్యాంకిగా రాజకీయ పార్టీలు చేసేవని, అయితే అందుకు భిన్నంగా జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వ నామినేటెడ్ పదవుల్లో మైనార్టీలకు బలహీన వర్గాలకు ఎస్సీ, ఎస్టీలకు అగ్రపీటం వేశారని, గుర్తు చేశారు.

మైనార్టీల అభ్యున్నతి కోసం వైసీపీ ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు పరిచిందని, తద్వారా వారి జీవితాల్లో ఆనందం వెల్లువిరుస్తుందని అన్నారు. వచ్చే ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థి భాస్కర్‌రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి అన్నారాంబాబులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని డాక్టర్ మీర్జా షంషీర్‌అలీబేగ్ ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ ప్రచార కార్యక్రమంలో వైసీపీ పట్టణాధ్యక్షులు మునిసిపల్ వైస్ చైర్మన్ ఎస్‌కె ఇస్మాయిల్, నియోజకవర్గ వైసీపీ పోల్ మేనేజ్‌మెంట్ ఇన్‌చార్జి రవిచంద్ర తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటి ప్రచారంలో ముత్తుముల సతీమణి పుష్పలీల

విశాలాంధ్ర-గిద్దలూరు : స్థానిక మాజీ శాసనసభ్యులు, టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ముత్తుముల అశోక్‌రెడ్డి సతీమణి పుష్పలీల నగర పంచాయతీలో ఇంటింటి ప్రచారం చేపట్టి తెలుగుదేశం పార్టీ చేపట్టబోయే ఆరు పథకాల గురించి ఆమె ప్రజలకు వివరిస్తూ ప్రచారంలో దూసుకెళ్తున్నారు. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా ఎన్డీఏ కూటమి అభ్యర్థి ముత్తుముల అశోక్ రెడ్డి సతీమణి పుష్పలీల 6వ రోజు, బుధవారం గిద్దలూరు పట్టణంలోని 8,10 వార్డులలో పర్యటించి మే 13వ తేదీన జరిగే ఎన్నికలలో అశోక్ రెడ్డి సైకిల్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆమె కోరారు.రాబోయే ఎన్నికల్లో స్థానికంగా నివాసం ఉండే తమకు అవకాశం కల్పిస్తే గిద్దలూరు నియోజకవర్గంలో ప్రజలకు ఏ సమస్య వచ్చినా ముందుండి పరిష్కరిస్తామని, నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయటం తమ బాధ్యత అని తెలుగుదేశం అధికారంలోకి వస్తేనే గ్రామాల్లో అభివృద్ధి సాధ్యమని ప్రతి ఒక్కరూ తమకు మద్దతుగా నిలిచి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం, బిజెపి, జనసేన పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నిబంధనలకు అనుగుణంగా నామినేషన్లు దాఖలు చేయాలి

(మొదటిపేజీ తరువాయి)

చేయవచ్చన్నారు. నామినేషన్ ప్రక్రియ ఉదయం 11 నుంచి సాయంత్రం మూడు గంటలకు జరుగుతుందన్నారు.నామినేషన్ వేసే అభ్యర్థులు సాయంత్రం మూడు గంటలలోగా ఆర్వో కార్యాలయంలో ఉంటే వారిని అనుమతిస్తామన్నారు. నామినేషన్ సమయంలో ఆర్వో కార్యాలయం వద్ద సీసీ కెమెరాలు,వీడియోల నిఘా ఉంటుందన్నారు.ఈ నెల 26వ తేదీన నామినేషన్ల పరిశీలన ఉంటుందన్నారు. నామినేషన్ పత్రాలలో పొందుపరిచిన ప్రతి అంశాన్ని అభ్యర్థులు పూరించాల్సి ఉంటుందని జిల్లా ఎన్నికల అధికారి రంజిత్ బాషా స్పష్టం చేశారు.నామినేషన్ వేసే అభ్యర్థి పేరు ఓటర్ జాబితాలో ఉండాలని, ఫామ్-26 కింద అఫిడవిట్ సమర్పించాలని,మూడు నెలల క్రితం తీసిన ఫోటోలు,నాలుగు నామినేషన్ వేయవచ్చన్నారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలు ప్రతిపాదించే అభ్యర్థులు ఫామ్-ఏ, ఫామ్-బిలను జతపరచాల్సి ఉంటుందన్నారు. కొత్త బ్యాంకు ఖాతా తెరిచిన తదుపరి,ఆ ఖాతానే వినియోగించాలన్నారు.అభ్యర్థిపై క్రిమినల్ కేసులు నమోదై, అవి పెండింగ్‌లో ఉండడం,లేదా శిక్ష పడి ఉంటే అలాంటి వాటిపై టీవీ ఛానల్స్, పత్రికలలో ప్రచురించాల్సి ఉందన్నారు. నామినేషన్ ప్రక్రియ తదుపరి అభ్యర్థులు తమకు ఏజెంట్లు నియమించుకునే అవకాశం ఉంటుందన్నారు. జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు సీతా రామయ్య, బిజెపి నాయకులు కె.వి.రామకృష్ణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు డి.రవి, సిపిఎం నాయకులు ఎం.కోటేశ్వరరావు, బిఎస్పి నాయకులు కె.కోటేశ్వరరావు, ఆమ్ ఆద్మీ నాయకులు ఏ.బాలా జీరెడ్డి, వైసిపి నాయకులు ఐ.మాల్యాద్రి, టిడిపి నాయకులు షేక్ మహమ్మద్ గౌస్ బాషా, తదితరులు పాల్గొన్నారు.

అందరి దృష్టి దర్శి వైపే

(మొదటిపేజీ తరువాయి)

ప్రస్తుతం అద్దంకి సిట్టింగ్ ఎమ్మెల్యే. ఉమ్మడి జిల్లాలో ఓటమి లేని ఎమ్మెల్యేగా రవికుమార్ గుర్తింపు పొందారు. ప్రస్తుతం అద్దంకి నుంచి బరిలో దిగారు. దర్శి నియోజకవర్గం ఏర్పడిన దగ్గర నుంచి తొలిసారిగా ఒక మహిళ నియోజకవర్గం నుంచి తొలిసారిగా పోటీ చేస్తున్నారు. 1952లో దర్శి నియోజకవర్గం ఏర్పడిన దగ్గర నుంచి ఇప్పటి వరకు 15 సార్లు శాసనసభకు ఎన్నికలు జరగ్గా వీటన్నింటిలోను పురుషులే పోటీచేసి గెలుపొందారు. తొలిసారిగా తెలుగుదేశం, జనసేన, బీజేపీ తరపున గొట్టిపాటి లక్ష్మి దర్శి నుంచి బరిలో నిలిచారు.

వైకాపా నుంచి పోటీలో ఉన్న బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి కూడా గతంలో ఎమ్మెల్యేగా పోటీ చేసి విజయం సాధించారు. తదనంతరం ప్రత్యక్ష ఎన్నికలకు దూరంగా ఉన్నారు. వారి తండ్రి బూచేపల్లి సుబ్బారెడ్డి ఒక పర్యాయం దర్శి నుంచి పోటీచేసి గెలుపొందారు. 2019 ఎన్నికల్లో వైకాపా నుంచి పోటీ చేయనని బూచేపల్లి దూరంగా ఉండటంతో వైకాపా మద్దిశెట్టి వేణుగోపాల్‌ను బరిలో దించింది. ఆ ఎన్నికల్లో వైకాపా నుంచి మద్దిశెట్టి వేణుగోపాల్ విజయకేతనం ఎగురవేశారు. దీంతో బూచేపల్లికి మద్దిశెట్టి వేణుగోపాల్‌లు ఒకే పార్టీలో ఉన్నప్పటికీ ఇద్దరి మధ్య నెలకొన్న చిన్న చిన్న మనస్పర్ధలు చిలికి చిలికి గాలివానై చివరకు ఆ నియోజకవర్గంలో బూచేపల్లి పైచేయి సాధించారు. ప్రస్తుత ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్‌కు మొండిచెయ్యి చూపించింది. దీంతో రెండు నెలలుగా పార్టీ కార్యక్రమాలకు దూరమయ్యారు. ప్రస్తుతం మద్దిశెట్టి వర్గీయులు ఎవరికి మద్దతిస్తారనేది ఉత్కంఠ నెలకొంది. మరోపక్క తెలుగుదేశం, బీజేపీ, జనసేన కూటమిలో కాపు సామాజికవర్గం ఓట్లన్నీ లక్ష్మికే వస్తాయన్న ధీమాలో కూటమి అభ్యర్థి ఉన్నారు. మద్దిశెట్టి కూడా కాపు సామాజికవర్గం కావడం, ఆయన వైకాపాకు దూరంగా ఉండటం దీని వలన కాపు ఓట్లన్నీ కూటమి అభ్యర్థికి వచ్చే అవకాశం ఉన్నట్లు ప్రచారం జరుగుతుంది. దర్శిలో బరిలో ఉన్న కూటమి అభ్యర్థి లక్ష్మి రాజకీయ కుటుంబ నేపథ్యం ఉంది. తన తాత, తండ్రి, బాబాయిలకు జిల్లాలో మంచి గుర్తింపు ఉంది. ప్రజా వైద్యురాలుగా ఆమెపట్ల సానుకూలత ఉంది. మరోపక్క వైసీపీ నుంచి బరిలో ఉన్న బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డిపై కూడా అవినీతి ఆరోపణలు లేవు. గతంలో ఆ నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా పనిచేశారు. ప్రస్తుతం వైకాపా నుంచి పోటీలో ఉన్నారు. ఆయన కూడా డాక్టర్. ఇరువురు రాజకీయ నేపథ్యం నుంచి కావడం అందులో ఇద్దరు డాక్టర్లు కావడంతో అందరి దృష్టి దర్శివైపు మళ్లింది. నిన్న మొన్నటి వరకు బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి పట్ల వైకాపా కేడర్‌లో గెలుపుకు అవకాశాలు మెండుగా ఉన్నాయని భావించారు కేడర్. అయితే అనూహ్యంగా కూటమి అభ్యర్థిగా లక్ష్మి బరిలో దిగడంతో ఆ నియోజకవర్గంలో పోటీ ఢీ అంటే ఢీగా మారింది. ఇద్దరు గొప్ప వ్యక్తులే. ఇద్దరికి బలమైన కేడర్ ఉంది. ఇక గెలుపు ఎవరిని వరిస్తుందోనన్న ఉత్కంఠ అందరిలో నెలకొనివుంది.

సచివాలయ సెక్రటరీ ద్వారా పెన్షన్లు పంపిణీ

విశాలాంధ్ర - చీరాల : పెన్షన్‌దారులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సచివాలయ సెక్రటరిల ద్వారా పెన్షన్లు పంపిణీ చేశామని చీరాల మునిసిపల్ కమిషనర్ చక్రవర్తి అన్నారు.మంగళవారం రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు సచివాలయ కార్యదర్శి ద్వారా పెన్షన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ చక్రవర్తి మాట్లాడుతూ వృద్ధాప్య,వితంతు, వికలాంగులకు, పెన్షన్లు సచివాలయ కార్యదర్శి ద్వారా పంపిణి చేశామని పెన్షన్ దారులకు ఎటువంటి ఇబ్బందుల లేకుండా కుర్చీలు, షామియానాలు వేశామన్నారు. తాగునీరు సౌకర్యం కల్పించామని, ఆంధ్రరత్న నగర్‌లో జరుగుతున్న పంపిణి కార్యక్రమాన్ని పరిశీలించామన్నారు.

తాగునీటి సమస్య లేకుండా చూడాలి

విశాలాంధ్ర - యద్దనపూడి : బాపట్ల ఆర్వోఆర్డీవో రవీంద్ర స్థానిక తహసిల్దార్ కార్యాలయం వద్ద ప్రజల దాహార్తి తీర్చేందుకు తహసిల్దార్ వై.నాగరాజు చొరవతో చలివేంద్రమును ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ రాబోయే వేసవిలో ప్రజలకు తాగునీటి సమస్య లేకుండా పరిష్కరించాలని, పశువులకు, పక్షులకు కూడా ప్రజలు నీటిని అందుబాటులో ఉంచాలన్నారు. అనంతరం యద్దనపూడిలో పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. రాబోయే ఎన్నికలకు పోలింగ్ కేంద్రాల వద్ద అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ నాగరాజు డిప్యూటీ తహసిల్దార్ విష్ణు,వీఆర్వో సత్యనారాయణ వీఆర్ఏలు, తహసీల్దార్ కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

బహుజనుల రాజ్యాధికారం కోసమే బీఎస్పీ

విశాలాంధ్ర - చీరాల : బహుజనులకు రాజ్యాధికారం అందినప్పుడే దేశం సమగ్రంగా అభివృద్ధి చెందుతుందని బాపట్ల పార్లమెంట్ నియోజకవర్గ బీఎస్పీ అభ్యర్థి డొక్కా జగన్ మోహన్ రావు అన్నారు. స్థానిక బీఎస్పీ కార్యాలయంలో ఆ పార్టీ చీరాల నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కాటి మార్క్‌తో కలిసి విలేఖర్ల సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలోని అధికార వైకాపా, ప్రతిపక్ష తెదేపా కేంద్రం లోని భారతీయ జనతా పార్టీకి దాసోహం చేస్తున్నా యన్నారు. రాష్ట్ర ప్రయోజనాల గురించి ప్రశ్నించడం మరచి పోయారన్నారు. ప్రదాని నరేంద్ర మోడీ ఈసారి ఎన్నికలలో 400 స్థానాలు లక్ష్యంగా పెట్టుకున్నారని అందులోని ఆంతర్యం ఏమిటి అంటే అంబేద్కర్ రచించిన రాజ్యాంగానికి సవరణలు చేసి, మనువాద పరిపాలనను దేశంలో అమలు చేయడం కోసమేనన్నారు. దుడ్డు భాస్కరరావు, గొర్నిపాటి రవికుమార్, అరుణ్ కుమార్ పాల్గొన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కంప్యూటర్ ల్యాబ్ ప్రారంభం

విశాలాంధ్ర-కనిగిరి : కనిగిరి మున్సిపాలిటీ పరిధిలోని పామూరు రోడ్డులోగల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కంప్యూటర్ ల్యాబ్‌ను కళాశాల ప్రిన్సిపల్ జే.ఉషారాణి బుధవారం ప్రారంభించారు. బీకాం కంప్యూటర్స్, త్వరలో ప్రారంభించనున్న బీఎస్సీ కంప్యూటర్స్ కోర్సులకు సంబంధించి విద్యార్థులకు కంప్యూటర్ పరిజ్ఞానం, స్కిల్స్ ల్యాబ్ ఏర్పాటు వలన విద్యార్థులకు ఆంగ్ల భాషా నైపుణ్యం పెరుగుతుందని ఆమె తెలిపారు. ల్యాబ్ అందుబాటులోకి రావడంతో విద్యార్థులు సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

టీడీపీలోకి కొనసాగుతున్న వలసలు

పామూరులో వైసీపీకి భారీ షాక్

విశాలాంధ్ర-పామూరు : టిడిపి అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి గెలుపే లక్ష్యముగా మండల నాయకత్వం తీవ్ర కృషి చేస్తున్నది. రోజురోజుకు వైసిపి నుండి టిడిపిలోకి వలసలు పెరుగుతూనే ఉన్నాయి. బుధవారం సిఎస్ పురం మాజీ సింగిల్ విండో అధ్యక్షులు బోయళ్ల నారాయణరెడ్డి ఆధ్వర్యంలో పట్టణానికి చెందిన వరుకూటి చిరంజీవి బ్రదర్స్ నాయకత్వంలో 56 కుటుంబాలు దాదాపు 30 వాహనాలలో కనిగిరి వెళ్లి టిడిపి అభ్యర్థి డాక్టర్ నరసింహారెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరగా వారికి కండువలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. మండలంలోని నుచ్చుపొద పంచాయతీ లోని తిరగలదిన్నె గ్రామానికి చెందిన ఒంటేరు నాగరాజు యాదవ్, ఒంటేరు. నాగేంద్ర యాదవ్, ఒంటేరు నవీన్ యాదవ్ తదితరులు వై.సి.పి ని వీడి డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వారికి కండువులు పార్టీలోకి సాదరంగా ఉగ్ర నరసింహారెడ్డి ఆహ్వానించారు. ఈ సందర్భంగా నరసింహారెడ్డి మాట్లాడుతూ పార్టీలో చేరుతున్న వారందరికి సముచిత స్థానం కల్పిస్తామని కష్టపడి పార్టీ గెలుపుకు కృషి చేయాలఅన్నారు. పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత కనిగిరి ప్రాంతంలో సాగునీరు తాగునీరు అందించుటకు, ట్రిబుల్ ఐటీ స్థాపనకు, రైల్వే నిర్మాణం పనులు, నిజంలో పరిశ్రమల స్థాపనకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నారు. మండల టిడిపి అధ్యక్షుడు పువ్వాడి వెంకటేశ్వర్లు, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు బైరెడ్డి జయరామిరెడ్డి, యమ్.పి.టి.సి బొల్లా నరసింహారావు, యస్.డి అమీర్ బాబు, ఉప్పలపాటి హరిబాబు, అరెకొండ హరి ప్రసాద్, కవులూరి ఖాజా రాంతుళ్ళ, కవులూరి హనీఫ్, బూత్ కమిటీ ఇంచార్జ్ ఆవుల రమణమ్మ, గోసుల సురేంద్ర (చంటి)కామేపల్లి సూర్య తదితరులు పాల్గొన్నారు.

వివాహ వేడుకలలో గంగసాని, కల్లూరి

విశాలాంధ్ర-పామూరు : మండలంలోని చింతలపాలెం గ్రామంలో కేతు వారి వివాహ వేడుకలలో వైసీపీ మండల అధ్యక్షుడు గంగసాని హుస్సేన్‌రెడ్డి, వైసీపీ జిల్లా కార్యవర్గ సభ్యులు కల్లూరు రామిరెడ్డిలు పాల్గొని నూతన వధువును ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే లక్ష్మీ నరసాపురం గ్రామంలో తాళ్ల సాయి కృష్ణ వివాహ వేడుకలలో పాల్గొని ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలియజేశారు. జడ్పిటిసి చప్పిడి సుబ్బయ్య, మాజీ వైస్ ఎంపీపీ పువ్వాడ రాంబాబు, మండలం సేవాదల్ అధ్యక్షులు షాంషర్, మండల బూత్ కమిటీ అధ్యక్షుడు గట్ల విజయభాస్కర్ రెడ్డి, సర్పంచ్ విజయ్ శేఖర్, పోలు సుధాకర్ రెడ్డి, షైక్ ఖాదర్‌బాషా, బోయొల్ల మహేష్, తదితరులు పాల్గొన్నారు.

వాహనాల విస్తృత తనిఖీలు

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కోడ్ అమలులో ఉండడంతో కంభం ప్రధాన రహదారిలో మండల పరిధిలోని హాజీపురం అడ్డరోడ్ వద్ద ఉన్న ప్రధాన రహదారుల వద్ద ఫ్లయింగ్ స్క్వాడ్ బుధవారం అర్ధరాత్రి విస్తృతంగా వాహన తనిఖీలు చేపట్టారు.జిల్లా పోలీస్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు హనుమంతునిపాడు మండల ఎస్సై.పులి.శివ నాగరాజు ఆధ్వర్యంలో తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్సై శివ నాగరాజు మాట్లాడుతూ వాహనాలలో ఆధారాలు లేకుండా నగదు, గిఫ్టులు, తరలిస్తే చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

వెలిగండ్ల జడ్పీటీసీకి మాతృవియోగం

విశాలాంధ్ర-వెలిగండ్ల : ప్రకాశం జిల్లా జడ్పిటిసి సంఘం అధ్యక్షులు వెలిగండ్ల జెడ్పిటిసి గుంటక తిరుపతిరెడ్డి మాతృమూర్తి గుంటక రామసుబ్బమ్మ కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ మంగళవారం హైదరాబాద్‌లో మృతి చెందారు. మృతదేహాన్ని జడ్పీటీసీ స్వగ్రామమైన వెలిగండ్ల మండలం వెదుళ్లచెరువు గ్రామానికి తీసుకొని వచ్చారు. విషయం తెలుసుకున్న జిల్లా పరిషత్ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ బుధవారం వారి స్వగ్రామమైన వెలిగండ్ల మండలం వెదుళ్ళ చెరువు గ్రామానికి చేరుకొని రామ సుబ్బమ్మ మృతదేహానికి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని వెలిబుచ్చారు. వీరి వెంట మాజీ మంత్రివర్యులు ముక్కు కాశిరెడ్డి, దర్శి వైసీపీ అభ్యర్థి బూచేపల్లి శివప్రసాదరెడ్డి, టిడిపి కనిగిరి నియోజకవర్గ ఇంచార్జ్ డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, కనిగిరి వైసీపీ అభ్యర్థి దద్దాల నారాయణ యాదవ్, పిడిసిసి బ్యాంక్ చైర్మన్ వై ఎం ప్రసాద్ రెడ్డి, కనిగిరి మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్, వైస్ చైర్మన్ పులిశాంతి మాజీ జెడ్పిటిసి రామన తిరుపతి రెడ్డి, వైస్ ఎంపీపీ తాతపూడి మేరీ పుష్ప, నాగూర్ యాదవ్, జార్జి మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు దేవ సహాయం, సచివాలయ కన్వీనర్ పోల్లా సుబ్రమణ్యం, కటికల వెంకటరత్నం, మండల కన్వీనర్ గజ్జల వెంకట్ రెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షులు గోన జేమ్స్, యూత్ అధ్యక్షులు దమ్ము కేశవులు, సర్పంచులు కటికల రిబ్కా, తాతపూడి సురేష్ బాబు, శ్యామల కృష్ణారెడ్డి, ఎంపీటీసీలు, పాణ్యం మురళి, దాదా సోమయ్య, ఆరు మండలాల ఎంపీపీలు, కదిరి బాబురావు సోదరులు పార్థసారథి నాయకులు పలువురు ప్రముఖులు నివాళులర్పించారు.

ప్రజలకు అందుబాటులో ఉంటా..ఆశీర్వదించండి

కాంగ్రెస్ అభ్యర్థి అడుసుమల్లి కిషోర్

విశాలాంధ్ర-అద్దంకి : అద్దంకి నియోజకవర్గ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటా నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని, వచ్చే ఎన్నికలలో తనను ఆశీర్వదించాలని నియోజకవర్గ ఓటర్లకు అద్దంకి నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి అడుసుమల్లి కిషోర్‌బాబు విజ్ఞప్తి చేశారు. బుధవారం కిషోర్ స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో కిషోర్ మాట్లాడుతూ నియోజకవర్గ స్థానికుడైన తనకు జాతీయ కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థిత్వాన్ని ఇవ్వడం సంతోషంగా ఉందన్నారు. తాను 24గంటలు ప్రజలకు అందుబాటులో ఉంటూ తన వద్దకు సాయం కోసం వచ్చిన ప్రజలకు సాయం అందిస్తానన్నారు. తాను కరోనా సమయంలో పడ్డ ఇబ్బందిని దృష్టిలో ఉంచుకొని తనతో కలిసి వచ్చే ప్రతి కార్యకర్తకు తనవంతు సహకారంగా వైద్యపరమైన ఖర్చులో 50శాతం భరించగలనని తెలిపారు. త్వరలో దీనికోసం ఒక టోల్ ఫ్రీ నంబరును ప్రారంభించనున్నట్లు తెలిపారు. విభజన ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా ఇప్పించ డమే లక్ష్యంగా కాంగ్రెస్‌పార్టీ తన మ్యానిఫెస్టోలో మొదటి అంశంగా ప్రాధాన్యత నిచ్చిందన్నారు. ఉగాది నుంచి నియోజకవర్గంలో పీసీసీ అధ్యక్షురాలు షర్మిలారెడ్డి నాయకత్వంలో 9 హామీలతో నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారం ప్రారంభిస్తామని కిషోర్ తెలిపారు. పరాయి పాలనను నుంచి విముక్తి కలిగించి స్థానికుడైన తనకు మద్దతు తెలపాలని నియోజకవర్గ ఓటర్లకు కిషోర్ విజ్ఞప్తి చేశారు. ఆమ్‌ఆద్మీపార్టీ నాయకులు నరసింహారావు కిషోర్‌కు తమ మద్దతు తెలిపారు. సమావేశంలో పీసీసీ మాజీ జాయింట్ సెక్రటరి కొరె సురేంద్రనాథ్, కాంగ్రెస్‌పార్టీ నాయకులు యర్రమోతు నాగయ్య, పి.సురేష్‌బాబు, తబలా సుబ్రహ్మణ్యం, మహిళా నాయకులు దొడ్డా రోజారాణి, షేక్ నజీరా పాల్గొన్నారు.

మీలో ఒకరిగా ఉంటూ మీకు సేవ చేస్తా

మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి

విశాలాంధ్ర-కురిచేడు : మండలంలోని పడమట కాశీపురం ఆవులమంద గ్రామపంచాయితీలో రామాంజనేయ కాలనీ ప్రతిజ్ఞపురి కాలనీ నాంచారపురం ముట్ల గంగవరం గ్రామాలలో మంగళవారం రాత్రి దర్శి నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే ప్రస్తుత వైఎస్ఆర్ పార్టీ ఇన్చార్జి బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి, జడ్పీ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ నందిని రాష్ట్రంలో త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికలలో భాగంగా ప్రచార కార్యక్రమం నిర్వహించారు. గ్రామాలలో మహిళలు ప్రజలు పెద్ద ఎత్తున ఆహ్వానించి గజమాలలతో సత్కరించారు ఇన్చార్జి బూచేపల్లి శివప్రసాదరెడ్డి మాట్లాడుతూ దర్శి నియోజకవర్గానికి మా కుటుంబానికి 20 సంవత్సరాల అనుబంధం ఉందని మీ కొరకు మీలో ఒకరిగా ఉంటూ మీకు సేవ చేసే భాగ్యం మా కుటుంబానికి కల్పించాలని కోరారు. ప్రస్తుతము మన రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దర్శి నియోజకవర్గ వైయస్సార్ పార్టీఅభ్యర్థిగా నాకు అవకాశం కలిపించారని మీ అందరి చల్లని దీవెనలతో మీ బిడ్డగా నన్ను ఆదరించి గెలిపించాలని కోరారు రాష్ట్రంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా మన వైయస్ జగన్మోహన్ రెడ్డి గత ఎన్నికలలో మ్యానుఫ్యాస్టులో పొందుపరిచిన అన్ని అంశాలు నూటికి నూరు శాతం అమలుపరిచి మాట నిలుపుకున్నారని అలాగే రాష్ట్ర ప్రజల అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వము అందించే ప్రతి ఒక్క పథకము ప్రతి కుటుంబానికి చేరేలా చేసిన ఘనత వైయస్ జగన్మోహన్ రెడ్డికి దక్కిందన్నారు జడ్పీ చైర్ పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ మాట్లాడుతూ రెండవసారి జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా చేసి చూడాలని అందుకు మీరందరూ వైఎస్ఆర్ పార్టీ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించి ముఖ్యమంత్రిని చేయాలని కోరారు. తెలుగుదేశం ప్రభుత్వం ఈ రాష్ట్రములో 14 సంవత్సరాలు నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా చేసి ప్రజలకు చేసిన మేలు అభివృద్ధి ఏమీ లేదని మరల ఇప్పుడు ఎలక్షన్ టైం లో తెలుగుదేశం పార్టీకి ఓట్లు వేయాలని ఏ మొహం పెట్టుకుని అడుగుతున్నారని ఈ సందర్భంగా ఆమె అన్నారు. వాలంటరీ వ్యవస్థపై ఎన్నికల కమిషనర్‌కు ఫిర్యాదు చేయించి వారికి సకాలంలో పెన్షన్లు అందకుండా చేసిన ఘనత చంద్రబాబుదేనని ఈ సందర్భంగా ఆమె అన్నారు ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ పార్టీ నాయకులు అభిమానులు కార్యకర్తలు బూచేపల్లి అభిమానులు మహిళలు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

శాంతియుత ఎన్నికల కోసం కవాతు

విశాలాంధ్ర - చీరాల రూరల్ : జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశాల మేరకు చీరాల సబ్ డివిజన్ డిఎస్పీ బి.ప్రసాద్, చీరాల రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎన్.సత్య నారాయణల ఉత్తర్వుల మేరకు చీరాల రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్సై ఎం.వెంకట శివకుమార్ పోలీసు సిబ్బంది,కేంద్ర బలగాలతో మండలంలోని గవినివారిపాలెం గ్రామంలో పోలీసు కవాతు నిర్వహించారు. ఎస్సై మాట్లాడుతూ రానున్న సార్వత్రిక ఎన్నికల సందర్భంగా గ్రామాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గవినివారిపాలెం గ్రామంలోనూ, పొలాలలోనూ కవాతు నిర్వహించినట్లు తెలిపారు. గ్రామం లోని వాహనాలను తనిఖీ చేశారు. పెట్రోలింగ్‌తో ఫ్లాగ్ మార్చ్ చేశారు. ఈ ఎన్నికలలో ప్రజలు నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించు కోవాలని ప్రజలను కోరారు.

చీరాలలో వైసీపీ జండా ఎగురవేయాలి

విశాలాంధ్ర - చీరాల రూరల్ : రానున్న ఎన్నికలలో చీరాల నియోజకవర్గంలో వైకాపా జండా ఎగిరేలా అందరూ మద్దతు ఇచ్చి తనను గెలిపించాలని నియోజకవర్గ వైకాపా అభ్యర్థి కరణం వెంకటేష్ అన్నారు. మండలంలోని తోటవారిపాలెం,గవినివారిపాలెం పంచాయితీ విజయ లక్ష్మీపురం, పచ్చమొగిలి గ్రామాల ప్రజలతో నిర్వహించిన సమావేశంలలో పాల్గొన్నారు. మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను నేరుగా వారి ఇంటి వద్దకే అందించిన ఘనత వైకాపాదేనన్నారు.సంక్షేమ రాజ్యం వైకాపాకు స్వంతం అన్నారు.దండు బాట రోడ్డు జాలమ్మ గుడి వెనుక సెవెన్ స్టార్ కిట్టీ క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించారు.ఈ కార్యక్రమాల్లో స్థానిక వైకాపా నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

వివాహ వేడుకల్లో హనిమిరెడ్డి

విశాలాంధ్ర - బల్లికురవ : మండల పరిధిలోని కొమ్మినేనివారి పాలెం గ్రామంలో దర్శి వారి ఇంట బుధవారం జరిగిన వివాహ వేడుకలలో అద్దంకి నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి పాణ్యం చిన్న హనిమిరెడ్డి పాల్గొన్నారు.దర్శి కోటేశ్వరరావు,భూలక్ష్మి కుమార్తె నూతన వధువు నాగలక్ష్మిని ఆశీర్వదించి వివాహ మహోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈయన వెంట మండల కన్వీనర్ ముద్దపాట్టి చంద్రశేఖరరావు (శంకరన్న), జడ్పిటిసి సభ్యులు చింతల అంజలి శ్రీనివాస్,మండల ఇంచార్జ్ బ్రహ్మరెడ్డి, మండల కోఆప్షన్ సభ్యులు షేక్ శ్రీనువలి, పూరేటి వెంకట నారాయణ, మంచాల శ్రీనివాస రెడ్డి,ఏల్చూరి రవీంద్రబాబు ఉన్నారు.

వివాహ వేడుకల్లో గొట్టిపాటి

విశాలాంధ్ర - బల్లికురవ : మండల పరిధిలోని వల్లాపల్లి గ్రామానికి చెందిన దేవరపల్లి లక్ష్మయ్య, సింగమ్మ దంపతుల కుమారుని వివాహం మహోత్స వానికి బుధవారం అద్దంకి శాసన సభ్యులు గొట్టిపాటి రవికుమార్ హాజరయ్యారు. నూతన వరుడు సాంబశివరావును ఆశీర్వదించి వివాహ మహోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కొరిశపాడు మండలం తమ్మవరం గ్రామంలో బోయపాటి చౌదరి, అనురాధ దంపతుల కుమారుని వివాహం సందర్భంగా హాజరై నూతన వరుడి అశోక్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

అవకాశం ఇస్తే అభివృద్ధి చేస్తా

మద్దులూరి మాలకొండయ్య

విశాలాంధ్ర - చీరాల రూరల్ : నియోజకవర్గ తెదేపా,భాజపా,జనసేన పార్టీల ఉమ్మడి అభ్యర్థిగా రానున్న ఎన్నికలలో పోటీ చేస్తున్న తనకు శాసనసభ్యునిగా అవకాశం ఇస్తే నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానని మద్దులూరి మాలకొండయ్య అన్నారు. మండలంలోని మేజర్ పంచాయితీ ఈపురుపాలెంలో ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు. తెదేపా మినీ మ్యానిఫెస్టోలో ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలను వివరించి,బీసీ డిక్లరేషన్ వలన కలిగే ప్రయోజనాల గురించి అవగాహన కల్పించారు. తెదేపా క్రిస్టియన్ సెల్ ఆధ్వర్యంలో తనను కార్యాలయంలో కలిసిన పాస్టర్లతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. చీరాలలోని శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో కొండయ్య తనయుడు మహేంద్రనాథ్ ప్రత్యేక పూజలు నిర్వహించి చీరాల పట్టణంలో ఎన్నికల ప్రచారం ప్రారంభించారు. ఈ కార్యక్రమాల్లో తెదేపా పరిశీలకులు నాతాని ఉమామహేశ్వరరావు, తెదేపా, భాజపా, జనసేన పార్టీల స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అశోక్ బాబును కలిసిన పేర్లి నాని

విశాలాంధ్ర - చీరాల : ఆరోగ్యశ్రీ స్పెషలాఫిసర్ యదల అశోక్ బాబును వైఎస్సార్సీపీ రాష్ట్ర ఎస్సీ సెల్ సంయుక్త కార్యదర్శి పేర్లినాని మంగళవారం మర్యాద పూర్వకంగా కలిశారు. నాని మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ సేవలు దేశానికే ఆదర్శమని పేద ప్రజల ఆరోగ్య రక్షణ కోసం వైఎస్ రాజశేఖరరెడ్డి ఆరోగ్యశ్రీ ప్రవేశపెట్టారన్నారు. రాజశేఖర రెడ్డి ఆరోగ్యశ్రీ ప్రవేశ పెడితే ఆయన తనయుడు జగన్మోహన్ రెడ్డి ఆరోగ్య సురక్ష తీసుకొచ్చారని అన్నారు.పాదయాత్రలో ప్రజలు పడుతున్న కష్టాలు చూసి జగనన్న ప్రభుత్వ పాలనను గడప గడపకు తీసుకొచ్చారన్నారు. పార్టీలకతీతంగా సంక్షేమాన్ని అందించిన ఘనత సీఎంగా జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు.

బాధిత కుటుంబాలకు గొట్టిపాటి పరామర్శ

విశాలాంధ్ర - బల్లికురవ : మండల పరిధిలోని వేమవరం గ్రామంలో పేరం సుబ్బయ్య కుమారుడు సాయి తేజ ఇటీవల మృతి చెందాడు. బుధవారం అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ సాయితేజ నివాసానికి వెళ్లి వారి తల్లిదండ్రులను పరామర్శించి ఓదార్చారు. అదే గ్రామానికి చెందిన ముఖ్య బుక్యానాయక్ ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. గొట్టిపాటి వెంట ఆగ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు ఉన్నారు.

జగన్ ప్రభుత్వంలో ఓటు బ్యాంకుగానే ఎస్సీలు

మాచవరపు జూలియన్

విశాలాంధ్ర - చీరాల : జగన్ ప్రభుత్వంలో ఎస్సీ, ఎస్టీ, బీసీలను ఓటు బ్యాంకుగా చూశారు తప్పా వారి అభివృద్ధికి తీసుకున్న చర్యలు శూన్యమని దళిత మహాసభ రాష్ట్ర అధ్యక్షులు మాచవరపు జూలియన్ అన్నారు. బుధవారం చీరాల కొత్తపేటలో దళిత మహా సభ ఆధ్వర్యంలో విలేఖరుల సమావేశం నిర్వహించారు. మాచవరపు జూలియన్ మాట్లాడుతూ గతంలో ఎస్సీ, ఎస్టీ, బీసీలకు కార్పొరేషన్ల ద్వారా జీవనోపాధికి లోన్లు మంజూరు చేసేవారని జగన్ ముఖ్యమంత్రి అయ్యాక కార్పొరేషన్ల నిధులు పక్కదారి పట్టాయన్నారు. భూమి కొనుగోలు పథకంతో ఎస్సీలు తమ జీవనోపాధికి ప్రభుత్వం భూమి మంజూరు చేసేదని దానితో ఎస్సీలు ఆర్థికంగా బలపడేవారని ఇప్పుడు ఆ పథకాలు లేకపోవడంతో నిరుద్యోగిత పెరిగిపోయిందన్నారు. నియోజక వర్గంలో భూమి కొనుగోలు పథకంతో 64 ఎకరాలు గతంలో మంజూరు చేశారని నేడు ఆ భూమి ధర లక్షలలో ఉందన్నారు. నేడు వారు ఆర్థికంగా స్థిరపడ్డారని జగన్మోహన్ రెడ్డి అయా పథకాలన్నీ తొలగించారన్నారు.బీసీ కార్పొరేషన్ ద్వారా చేనేత కార్మికులకు ఉపాధి కోసం రుణాలు మంజూరు చేశారని ఇప్పుడు ఆ పథకాలు నిర్వీర్యం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పేర్లి రత్నం, కుమార్, దిలీప్, మెరిగ రమేష్ పాల్గొన్నారు.

గిరిజనుల అభివృద్ధే ధ్యేయం

ఎర్రగొండపాలెం వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి తాటిపర్తి చంద్రశేఖర్

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : ప్రజలకు అవసరమైన అన్ని వ్యవస్థలను ఏర్పాటు చేసి ప్రజల వద్దకే పరిపాలన తీసుకువచ్చి జవాబు దారితనాన్ని పెంచిన ఏకైక ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అని ఎర్రగొండపాలెం వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి తాటిపర్తి చంద్రశేఖర్ తెలిపారు. బుధవారం మండలంలోని చింతల, తుమ్మలబైలు, చిన్నారుట్ల, చిన్న దోర్నాల చిన్న గుడిపాడు, గ్రామాలలో, ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా మండల కన్వీనర్ గంటా వెంకటరమణారెడ్డి ఆధ్వర్యంలో, ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎర్రగొండపాలెం వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి తాటిపర్తి చంద్రశేఖర్‌కు, మంగళ వాయిద్యాలతో, పూలమాలలతో, టపాసులు పేలుస్తూ, పులు చల్లుతూ హారతులు పడుతూ మహిళలు స్వాగతం పలికారు. అనంతరం ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎర్రగొండపాలెం ఎమ్మెల్యే అభ్యర్థి తాటిపర్తి చంద్రశేఖర్ మాట్లాడుతూ గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యాన్ని ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి సహకారం చేశారని తెలిపారు. గతంలో పార్టీలు రాజకీయం మాత్రమే చేశారని, ప్రజల్ని పట్టించుకోలేదని తెలిపారు. ఇప్పుడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అయిన తర్వాత నిత్యం ప్రజల మధ్యలో, నాయకులు, వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది, రైతు భరోసా కేంద్రాలు, తమ గ్రామంలోని ఉన్నాయని తెలియజేశారు. గ్రామాలలో ప్రజలకు కావలసిన అన్ని సౌకర్యాలను గ్రామాలలోని కల్పించారని, ఎలాంటి సిఫార్సు లేకుండా ప్రతి ఒక్కరికి అవసరమైన, అన్ని అందించుటకు గ్రామాల సచివాలయ వ్యవస్థ బాగా పనిచేస్తుందని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని జగనన్న ప్రభుత్వం ముందుకు వెళ్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గంటా వెంకట రమణారెడ్డి, ఎంపీపీ భర్త, బీసీ సంఘం నాయకుడు గుమ్మా పద్మజ యల్లేష్, మాజీ జెడ్పిటిసి అమ్మిరెడ్డి రామిరెడ్డి, రాష్ట్ర మైనార్టీ సెల్ నాయకుడు షేక్ అబ్దుల్ మజీద్, సింగిల్ విండోఅధ్యక్షుడు వెన్న కాశిరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ యక్కంటి వెంకటేశ్వర్ రెడ్డి, జమ్మి దోర్నాల సర్పంచ్ కొంగిరి రామయ్య, బొమ్మలాపురం ఎంపీటీసీ భర్త, పొందుగుల వెంకట్ రెడ్డి, మరియు కిక్కుర్తి నారాయణరెడ్డి, చింతల సర్పంచ్‌బు మని వెంకయ్య, దోర్నాల ఉపసర్పంచ్ దూదేకుల రసూల్, కర్ర మల్లారెడ్డి, వెన్న సత్యనారాయణ రెడ్డి పాల్గొన్నారు.

ఘనంగా యూపీ పాఠశాల వార్షికోత్సవం

విశాలాంధ్ర-కొనకనమిట్ల : మండలంలోని వద్దిమడుగు పాఠశాలలో బుధవారం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు తాళ్లూరి నరసింహారావు ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాఠశాల వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు అలరించిన సాంస్కృతి కార్యక్రమాలుఆ కట్టుకున్నాయి. గ్రామస్తులు విద్యార్థులు తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాఠశాల వద్దకు చేరుకొని వార్షికోత్సవ కార్యక్రమాలను తిలకించి ఆనందించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ 1 ఎస్ కే దాంగే షరీఫ్ ఎంఈఓ 2 బారిగే నరసింహారావు ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు గురవయ్య రాంబాబు ప్రసాదరావు సుచరిత నందిని భార్గవి విద్యార్థులు గ్రామస్తులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

పింఛన్ కోసం వృద్ధురాలి పాట్లు

విశాలాంధ్ర-ముండ్లమూరు : మండలంలోని వేంపాడు గ్రామానికి చెందిన గండి మరియమ్మ పింఛన్ కోసం ముండ్లమూరులోని సచివాలయానికి వచ్చి ఎండ దాటికి స్పృహ కోల్పోయింది. ఒక్కసారిగా సొమ్మసిల్లి రోడ్డుపై పడడంతో రోడ్డుకు గుద్దుకొని పెదాల పగిలాయి. ఆమె పక్కన ఉన్నవారు వెంటనే ముండ్లమూరులోని ఓఆర్ఎంపి డాక్టర్ వద్దకు తీసుకువెళ్లి పెదానికి నాలుగు కుట్లు వేయించి, ప్రథమ చికిత్స చేయించి ఇంటికి తీసుకువెళ్లారు.

కూటమి అభ్యర్థులను గెలిపించండి

విశాలాంధ్ర-పామూరు : టిడిపి బిజెపి జనసేన కూటమి అభ్యర్థులకు సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని బుధవారం ఇంటింటా ప్రచారంలో కోరుచున్నారు. కనిగిరి టిడిపి అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులురెడ్డిలను అత్యధిక మెజార్టీలతో గెలిపించాలని సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తూ బిజెపి టిడిపి టిడిపి జనసేన నాయకులు ఇరువురు రోడ్డులో ప్రచారం నిర్వహించారు. మండల టిడిపి అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు, బొల్లా నరసింహారావు,బిజెపి నాయకులు కొండిశెట్టి రమణయ్య, జనసేన నాయకులు యన్. కె సందాని బాష, పట్టణ టిడిపి ఎలక్షన్ కమిటీ చైర్మన్ డి.వి మనోహర్, టిడిపి పార్లమెంట్ కార్యదర్శి సయ్యద్ అమీర్ బాబు,బూత్ కమిటీ ఇంఛార్జ్ యస్.డి ఖాదర్ బాష, దేవరపు మాల్యాద్రి,, మహిళ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆకుపాటికి 'ఉగ్ర' అభినందనలు

విశాలాంధ్ర-పామూరు : పట్టణ రెండవ ఎంపీటీసీ ఆకుపాటి వెంకటేష్ గౌరవ డాక్టరేట్ పొందడం పట్ల కనిగిరి టిడిపి అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అభినందనలు తెలిపారు. ఆకుపాటి వెంకటేష్‌కు ఇటీవల ఏషియా ఇంటర్నేషనల్ కల్చర్ రీసెర్చ్ యూనివర్సిటీ నుండి డాక్టరేట్ పొందిన విషయం తెలిసిందే. స్థానిక పద్మావతి గెస్ట్ హౌస్‌లో సూర్య చంద్ర సేవా సంస్థ అధ్యక్షులు డివి మనోహర్ ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి ఆకుపాటి వెంకటేష్‌కు ఆత్మీయ సన్మాన కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథిగా విచ్చేసిన డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ వెంకటేష్ చేపడుతున్న సేవా కార్యక్రమాలకు డాక్టరేట్ దక్కిందని అభినందిస్తూ శాలవతో సన్మానించారు. కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు, మాజీ సింగల్ విండో అధ్యక్షులు బైరెడ్డి జయరామిరెడ్డి, డాక్టర్ గద్దె ఏడుకొండలు, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ దరిశిరాము పాల్గొన్నారు.

వాహనాల విస్తృత తనిఖీ

విశాలాంధ్ర-ముండ్లమూరు : అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కోడ్ అమలులో ఉండడంతో అద్దంకి దర్శి ప్రధాన రహదారిలో మండలంలోని శంకరాపురం వద్ద ప్రధాన రహదారుల వద్ద ఫ్లైయింగ్ స్క్వాడ్ బుధవారం విస్తృతంగా వాహన తనిఖీలు చేపట్టారు. జిల్లా పోలీస్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు, ముండ్లమూరు ఎస్ ఐ ఆంజనేయులు ఆధ్వర్యంలో తనిఖీలు చేపట్టామన్నారు. వారు మాట్లాడుతూ వాహనాలలో ఆధారాలు లేకుండా నగదు, గిఫ్టులు తరలిస్తే చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో జాన్ లిపి, హెడ్ కానిస్టేబుల్ పి.అంకారావు, కానిస్టేబుల్ దాసరి ఏసుబాబు, హోంగార్డు కాశి రాజు పాల్గొన్నారు.

5న కనిగిరిలో చెవిరెడ్డి ఆత్మీయ సమావేశం

విశాలాంధ్ర-కనిగిరి : కనిగిరి మున్సిపాలిటీ, కనిగిరి రూరల్ వైసిపి కార్యకర్తలతో వైసీపీ ఒంగోలు ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ఆత్మీయ సమావేశం ఈనెల 5న కనిగిరిలో జరగనుంది. ఈ నేపథ్యంలో బుధవారం వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి దద్దాల నారాయణ యాదవ్ స్థల పరిశీలన చేశారు. ఆయన నాయకులతో కలిసి కొత్తూరులోని ఆంజనేయస్వామి ఆలయం సమీపంలో సమావేశం నిర్వహణకు స్థల పరిశీలన చేశారు. ఆయన వెంట పిడిసి బ్యాంక్ చైర్మన్ వై ఎం ప్రసాద్ రెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్, వైసిపి నాయకులు చింతం శీను, నాగేంద్ర, కనిగిరి జెడ్పిటిసి మడతల కస్తూరి రెడ్డి, దాదిరెడ్డి మాలకొండారెడ్డి, చింతం శీను తదితరులు పాల్గొన్నారు. తదితరులు ఉన్నారు.

అనాధికారికంగా పొగాకు విక్రయించొద్దు

విశాలాంధ్ర-టంగుటూరు : టంగుటూరు పొగాకు బోర్డ్ వేలం కేంద్రాన్ని బుధవారం పొగాకు బోర్డు చైర్మన్ యశ్వంత్ కుమార్, ప్రాంతీయ అధికారి ఎం లక్ష్మణరావు పరిశీలించారు. టంగుటూరు పొగాకు బోర్డు వేలం కేంద్రానికి పొగాకు బేళ్లు తీసుకువచ్చిన టంగుటూరు, సాదువారిపాలెం, జరుగుమల్లి, వావిలేటిపాడు గ్రామాల రైతులతో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులందరూ మార్కెట్కు అనుగుణంగా గ్రేడింగ్ చేసి పొగాకుబేళ్లను వేలానికి తీసుకురావాలని కోరారు. అలాగే కంపెనీ ట్రేడర్స్ తో మాట్లాడి సరైన ధరలతో మరియు అన్ని రకాల గ్రేడ్లను కొనుగోలు చేయాలని కోరారు. రైతులందరూ పొగాకుబేళ్లల్లో అన్య పదార్థాలు లేకుండా జాగ్రత్త తీసుకోవాలని మరియు పొగాకుబేళ్లల్లో న్యూస్ పేపర్ ను వాడరాదు అని అన్నారు. అంతేకాకుండా సాఫ్ట్ హిట్ లేకుండా పొగాకు బేళ్లను వేలానికి తెచ్చుకోవాలని తెలియజేశారు. రైతులందరూ కోల్డ్ స్టోరేజ్ లో ఉన్న బెల్ల వివరాలు మరియు గోల్డ్ స్టోరేజ్ నుంచి బయటకు తీసి వేలంకేంద్రంలో పెట్టిన బేళ్ళ వివరాలను బోర్డు వారికి తెలియచేయాలని చెప్పారు. రైతులు ఎవరూ కూడా అనాధికారికంగా పొగాకును అమ్మరాదని సూచించారు. ఈ కార్యక్రమంలో బుధవారం పొగాకు వేలం కేంద్రానికి బేళ్లు తీసుకువచ్చిన రైతులు మరియు సీనియర్ గ్రేడింగ్ ఆఫీసర్ సిద్ధరాజు, టంగుటూరు రైతు అధ్యక్షులు పోతుల నరసింహారావు టంగుటూరు బోర్డు వేలం నిర్వహణ అధికారి శ్రీనివాసరావు మరియు బోర్డు సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా ధ్వజస్తంభ ఆరోహణ

విశాలాంధ్ర-పామూరు : మండలంలోని మోపాడు బంగ్లా వద్ద గల రాములవారి దేవస్థానంలో బుధవారం ధ్వజస్తంభారోహణ, ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం ఘనంగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న కనిగిరి టీడీపీ అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి తనయుడు జయసింహా రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు,ఎంపీటీసీ బొల్లా నరసింహ రావు, టిడిపి ఒంగోలు పార్లమెంట్ కార్యదర్శి సయ్యద్ అమీర్ బాబు, దేవరపు మాల్యాద్రి తదితరులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ప్రీస్కూల్ సర్టిఫికేట్లు పంపిణీ

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : ఇస్లాంపేట,కొత్తపేట అంగన్వాడీ కేంద్రంలో ప్రీస్కూల్ సంసిద్ధత కార్యక్రమంలో సీడీపీవో బి.శైలజ,సూపర్వైజర్ శేషుకుమారి పాల్గొని విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్లు ప్రధానం చేశారు. పట్టణంలోని 30వవార్డు ఇస్లాంపేట, కొత్తపేట అంగన్వాడీ కేంద్రంలో బుధవారం సీబీ ఈవెంట్లో భాగంగా ప్రీస్కూల్ సంసిద్ధత కార్యక్రమాన్ని నిర్వహించారు. అంగన్వాడీ కార్యకర్త సయ్యద్ కరీమున్నీసా ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో 5 సంవత్సరాలు నిండిన పిల్లలతో గ్రాడ్యుయేషన్డే నిర్వహించి ప్రీస్కూల్ సర్టిఫికెట్లు పంపిణీ చేశారు.అదేవిధంగా చిన్నారులకు సామూహిక అక్షరా భ్యాసం చేయించారు.అంగన్వాడీ కేంద్రాల ద్వారా పూర్వపు ప్రాథమిక విద్యను ఆటపాటలతో అందించటంతోపాటు పౌష్టికాహారం పంపిణి చేయటం జరుగుతుందన్నారు.కావున తల్లిదండ్రులు తమ పిల్లలను అంగన్వాడీలలో చేర్పించాలని సీడీపీవో కోరారు.ఈ కార్య క్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు సయ్యద్ కరీమున్నీసా, వై.పార్వతి, ఎ.భాగ్య లక్ష్మి, ఆయా కె.ఏమేలమ్మ,మున్సిపల్ ప్రాథమిక పాఠశాల ప్రధానో పాధ్యా యులు రామకృష్ణ, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

గుంటక రామసుబ్బమ్మ మృతి

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : వెలిగండ్ల మండల పరిధిలోని బుధవారం వెదుళ్ళచెరువు గ్రామంలో వెలిగండ్ల మండల జడ్పీటీసీ తల్లి గుంటక రామ సుబ్బమ్మ అనారోగ్యంతో మృతి చెందారు.విషయం తెలిసిన వెంటనే హనుమంతునిపాడు టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి పాల్గొని రామసుబ్బమ్మ పార్థివ దేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గాయం రామిరెడ్డి, దేవిరెడ్డి రాజా రామిరెడ్డి, సుమిత్ర తిరుపతిరెడ్డి,చీకటి వెంకటసుబ్బయ్య,సత్యంరెడ్డి, ముక్కు శ్రీరాములురెడ్డి పాల్గొన్నారు.

ముగిసిన అండర్-20 ఇంటర్ జోనల్ యూత్ ఫుట్బాల్ లీగ్ పోటీలు

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: మార్చి 30 నుండి ఏప్రిల్ 3 వరకు గుంటూరు జిల్లా ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఫుట్బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అండర్-20 మెన్స్ ఇంటర్ జోనల్ యూత్ లీగ్ పోటీలు నిర్వహించడం జరిగింది. రాష్ట్రంలో ఉన్న 26 జిల్లాలన్నీ 8 జోన్లుగా విభజించి వారి మధ్య ఈ పోటీలు నిర్వహించడం జరిగింది. మొత్తం 8 జోనల్ నుంచి 150 మంది ఫుట్బాల్ క్రీడాకారులు పోటీలలో పాలొ నడం జరిగింది. కోరమండల్ జోన్ విజేతగా నిలిచింది. ఈ 8 జోనల్ నుంచి ప్రతిభగల క్రీడాకారులకు ఎంపిక చేయడం జరిగింది. ప్రతిభ గల క్రీడాకారు లను ఎంపిక చేసి వారికి క్యాంపు నిర్వహించి మే నెలలో జరిగే అండర్ 20 నేషనల్ ఫుట్బాల్ ఛాంపియన్ షిప్‌కి పంపించడం జరుగుతుందని ఫుట్బాల్ స్టేట్ జాయింట్ సెక్రెటరీ, గుంటూరు జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు కుమ్మర క్రాంతి కుమార్ బుధవారం తెలియజేశారు. గుంటూరు జిల్లా సెక్రటరీ దుర్గా మోహన్ చేతుల మీదుగా అతిథులకు బహుమతులు ఇవ్వడం జరిగింది.

నీతివంతమైన రాజకీయాలకు చోటు లేకపోవడం విచారకరం

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : నీతివంతమైన రాజకీయాలకు నేడు ఏమాత్రం చోటు లేకపో వటం విచారకరమని విశ్రాంత ప్రధానోపాధ్యా యులు టి.నారపరెడ్డి ఆవేదన వ్యక్తంచేశారు. స్థానిక అవగాహన సంస్థ కార్యాలయంలో 'నేర, ధన రాజకీయాలను పెంచి పోషిస్తున్న ప్రధాన పార్టీలు' అనే అంశంపై చర్చా కార్యక్రమం జరిగింది. నారపరెడ్డి మాట్లాడుతూ నేడు రాజకీయాలలో డబ్బున్న వారే రాణిస్తున్నారని, సామాన్యులు రాజకీయాలలో రాణించే అవకాశాలు కను చూపు మేరల్లో కూడా కనపడటం లేదన్నారు. అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా వర్ధిల్లుతున్న భారతదేశంలో నేడు ప్రజాస్వామ్యం నేరచరితుల, ధన రాజకీ యాల చేతుల్లో బందీగా కూనారిల్లుతుందని దుయ్యబట్టారు.

విధుల నిర్వహణలో నిర్లక్ష్యం వద్దు

టీచర్లపై జిల్లా కలెక్టర్ ఆగ్రహం

విశాలాంధ్ర - ఎర్రగొండపాలెం : విద్యాబుద్ధులు నేర్పకుండా విధుల నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న టీచర్లపై జిల్లా కలెక్టర్ ఏ.ఎస్.దినేష్ కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం ఎర్రగొండపాలెం నియోజకవర్గంలోని పాలుట్ల గ్రామంలో నిర్వహించిన ' స్వీప్ ' కార్యక్రమంలో పాల్గొన్న ఆయన స్థానిక ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాలను తనిఖీ చేశారు. విద్యార్థులతో మాట్లాడి, పుస్తకాలలోని ప్రశ్నలు అడిగి వారి ప్రతిభా స్థాయిని పరీక్షించారు. కలెక్టర్ అడిగిన ప్రశ్నలకు విద్యార్థులు సరైన సమాధానం చెప్పలేకపోవడంతో వారి తరగతులకు తగిన విధంగా ఎందుకు బోధించలేకపోతున్నారని టీచర్లపై ఆగ్రహం వ్యక్తం చేశారు. నిబంధనల ప్రకారం ఇక్కడే ఉండాల్సిన టీచర్లు ఉండటం లేదని, పాఠశాలకు కూడా రావడం లేదని, వారి స్థానంలో అర్హత లేని ఇతరులతో పాఠాలు చెప్పిస్తున్నారని వారు వివరించారు. దీనితో సంబంధిత టీచర్లపై కలెక్టర్ తీవ్రంగా స్పందించారు. పరిస్థితిని పర్యవేక్షించకుండా ఏమి చేస్తున్నావని జిల్లా గిరిజన సంక్షేమ అధికారిపైనా కలెక్టరు ఆగ్రహం వ్యక్తం చేశారు. తనకు పూర్తి స్థాయి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. బాధ్యులపైన కఠిన చర్యలు తీసుకుంటానని స్థానికులకు కలెక్టరు భరోసా ఇచ్చారు. రీ వెరిఫికేషన్ పేరుతో తమ ఆర్.ఓ.ఎఫ్.ఆర్. పట్టాలను అటవీ శాఖ అధికారులు తీసుకున్నారని, నాలుగు నెలలైనా తమకు తిరిగి ఇవ్వకపోవడం వలన ప్రభుత్వం నుంచి వచ్చే పథకాల లబ్ధి కోసం దరఖాస్తు చేసుకోలేకపోతున్నామని స్థానికులు చెప్పారు. దీనిపై కలెక్టరు స్పందిస్తూ వెరిఫికేషన్ ప్రక్రియను పూర్తి చేసి ఈ నెల ఆరో తేదీ నాటికి పట్టాలను తిరిగి ఇవ్వాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆర్.ఓ.ఎఫ్.ఆర్. భూములలో స్థానికులకు అధిక రాబడిని ఇచ్చే హార్టీకల్చర్ సాగును ప్రోత్సహించాలని ఐ.టీ.డీ.ఏ. పీ.ఓ.కు చెప్పారు. అటవీ భూముల ఆక్రమణకు పాల్పడవద్దని స్థానికులకు కూడా ఈ సందర్భంగా కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఐ.టీ.డీ.ఏ. ప్రాజెక్ట్ డైరెక్టర్ రవీంద్రారెడ్డి, మార్కాపురం సబ్ కలెక్టర్ రాహుల్ మీనా, డీ.డీ.పీ.టీ.(మార్కాపురం) జి.విఘ్నేష్ అపాన్, సబ్ డీ.ఎఫ్.ఓ.ఏ.వేణు, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి జగన్నాథ రావు, డీ.ఎల్.డీ.ఓ. సాయి కుమార్, తహశీల్దార్ సోమా నాయక్ పాల్గొన్నారు.

'ఏబీఎం' విద్యాసంస్థలకు పూర్వవైభవం

విశాలాంధ్ర-ఒంగోలు : ఘన చరిత్ర కలిగిన ఏబియం విద్యా సంస్థలకు పూర్వ వైభవం తీసుకు రావలసిన బాధ్యత మనందరి పై ఉన్నదని ఏబియం విద్యా సంస్థల కరస్పాండెంట్ గారపాటి పుష్పరాజు అన్నారు. బుధవారం జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో వాకర్స్ సభ్యులతో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ఐదు దశాబ్దాలుగా ఒంగోలు నడిబొడ్డులో సువిశాలమైన ప్రాంతంలో ఎంతో మంది మిషనరీలు సేవ చేసిన పరిశుద్ధ స్థలం. ఇక్కడ నుంచి ఎన్నో వేలమంది ఉన్నత స్థితిలో ఉండడానికి తోడ్పాటు పడిన విద్యా సంస్థ. ఈ విద్యా సంవత్సరం నుండి బాలుర హాస్టల్ ప్రారంభిస్తున్నం అని చెప్పడానికి గర్వపడుతున్నామన్నారు. ఈ హాస్టల్ ప్రారంభోత్సవానికి ఎస్టీబిసి చైర్మన్ అయినటువంటి జి.డి.డి.దివాకర్ చే ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఇక్కడ చదివిన పూర్వపు విద్యార్థులు పలువురు మాట్లాడుతూ ఈ విద్యా సంస్థల అభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు.కళాశాల ప్రిన్సిపాల్ దేవరకొండ శ్రీవాణి మాట్లాడుతూ మా కళాశాలనందు సువిశాలమైన తరగతి గదులు, అనుభవజ్ఞులై అధ్యాప కులచే విద్యను అందించడం జరుగుతుందని అన్నారు. ఇక్కడ బైపీసీ, ఎంపిసి, సీఈసి, హెచ్ఈసి గ్రూపులలో తెలుగు, ఇంగ్లీష్ మీడియంలలో విద్యను అందించడం జరుగుతుందని తెలిపారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్, రీటైడ్ లైబ్రేరియన్ మరియు ఏబియం పూర్వపు విద్యార్థి పులుగుర జయశీలరావు మాట్లాడుతూ శర్మ కళాశాల వ్యవస్థాపకుల పిల్లలు కూడా తనతో పాటు ఇక్కడే విద్యను అభ్యసించారని గుర్తు చేశారు. ఇటీవల కళాశాల కరస్పాండెంట్‌గా బాధ్యతలు తీసుకున్న పుష్పరాజు ఆధ్వర్యంలో ఈ విద్య సంస్థ దినదినాభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత జిల్లా విద్యాశాఖ అధికారి పి.మధుసూధనరావు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

6న 'అభివృద్ధి, సంక్షేమం'పై చర్చా గోష్టి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : సిటిజన్స్ ఫర్ డెమోక్రసీ ఆధ్వర్యంలో ఈ నెల 6వ తారీఖున ఉదయం 11.30 గంటలకు విజయవాడలోని బాలోత్సవ భవన్‌లో 'అభివృద్ధితో సంక్షేమం-సుపరిపాలనకు సవాళ్లు' అనే అంశంపై చర్చా గోష్టి నిర్వహిస్తున్నట్లు సిటిజన్స్ ఫర్ డెమోక్రసీ సంయుక్త కార్యదర్శి వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి బుధవారం తెలిపారు. ప్రముఖ ఆర్థికవేత్త ఎకనామిక్ అండ్ పొలిటి కల్ వీక్లీ సంపాదకులు ప్రొఫెసర్ ఎస్. మహేంద్రదేవ్ 'అభివృద్ధితో సంక్షేమం' అనే అంశంపై ప్రధాన ఉపన్యాసం చేస్తారని పేర్కొ న్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పూర్వ చీఫ్ సెక్రటరీ, సిటిజన్స్ ఫర్ డెమోక్రసీ ఉపాధ్యక్షులు ఎల్వీ సుబ్రమణ్యం, మాజీ ఎన్నికల అధికారి, సిటిజన్స్ ఫర్ డెమోక్రసీ కార్యదర్శి డాక్టర్ నిమ్మగడ్డ రమేష్ కుమార్‌లు పాల్గొని మాట్లాడతారని తెలిపారు. విద్యావేత్తలు, ప్రజాస్వామ్య వాదులు అధిక సంఖ్యలో పాల్గొని చర్చా గోష్టిని జయప్రదం చేయాలన్నారు.

పెన్షన్ కోసం పడిగాపులు

విశాలాంధ్ర-టంగుటూరు : పెన్షన్ల కోసం వృద్ధులు, వికలాంగులు సచి వాలయాల దగ్గర ఉదయం 9 గంటల నుండి పడిగాపులు కాచారు. ప్రభుత్వం నుండి పెన్షన్ల నగదు అధికారులకు మధ్యాహ్నం మూడు గంటల వరకు చేరలేదు. అధికారులు పెన్షన్ల కోసం వచ్చిన వారిని మధ్యాహ్నం మూడు గంటల తర్వాత రావాలని సూచించినప్పటికీ, వారు తిరిగి వెళ్లలేక అక్కడే కూర్చుండి పోయారు. కొందరు ఆ కార్యాలయాల ఆవరణలోనే అధికారులు ఏర్పాటు చేసిన టెంట్ల కింద మరియు గోడలకు ఆనుకొని, కుర్చీలలో, బల్లల పైన దీనంగా కునుకుతీస్తూ పెన్షన్ల ఎదురు చూశారు. కొన్ని సచివాలయాల్లో కొంతమందికే పెన్షన్లు అందజేశారు. అధికారుల నుండి సచివాలయాలకు పెన్షన్ సొమ్ము పూర్తిగా చేరకపోవడంతో వారి వద్ద ఉన్న నగదు వరకే పెన్షన్లు పంపిణీ చేసి మిగతా వారిని రేపు ఇస్తామని తిరిగి పంపించారు. పెన్షన్ లబ్ధిదారులు కార్యాలయాల వద్దకు వచ్చి పెన్షన్ తీసుకోవడం ఒకింత ఇబ్బందులకు గురయ్యారు. అసలే వేసవి కాలం కావడంతో ఎండలు కూడా తీవ్రంగా ఉండడం వలన పెన్షన్ల కోసం టెంట్ల కింద కూర్చోవడం ఇబ్బందికరంగా ఉందని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు.

సుభద్రమ్మకు ఎన్నికష్టాలో :

టంగుటూరులోని పోతుల చెంచయ్య వెస్ట్ కాలనీకి చెందిన సుభద్రమ్మ అనే 80 సంవత్స రాల వృద్ధురాలు తనకు ఇద్దరు కుమార్తెలు ఉండగా ఇద్దరికీ పెళ్లి చేసి పంపించానని, అయితే తన భర్త చనిపోవడంతో తానిప్పుడు అల్లుడి వద్దే ఒంగోలులో ఉంటున్నానని పెన్షన్ కోసం ఉదయం 8 గంటలకు పంచాయితీ ఆఫీసుకు వచ్చానని, అధికారులు మధ్యాహ్నం మూడు గంటల తర్వాత పెన్షన్ ఇస్తామని చెప్పారన్నారు. తనకు చూపు కూడా సరిగా కానరాదు మరలా తిరిగి వెళ్ళి రాలేక ఎండను భరించలేక ఇక్కడే పెన్షన్ కోసం ఎదురు చూస్తున్నానని తన గోడును వెళ్లబోసుకుంది.

రాష్ట్రాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనదే

- ప్రజల్లో చైతన్యం వెలువెత్తుతుంది
- జగన్మోహన్ రెడ్డిని ఇంటికి పంపేందుకు ముహూర్తం ఫిక్స్
- యద్దనపూడి మండలంలో భారీ మెజార్టీ రావాలి
- టీడీపీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి

విశాలాంధ్ర - యద్దనపూడి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భవిష్యత్తు అంధకారంలో ఉందని రాష్ట్రాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరు తీసుకోవాలని టీడీపీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు.బుధవారం ఎమ్మెల్యే ఏలూరి క్యాంపు కార్యాలయంలో యద్దనపూడి, మార్టూరు మండలాల క్లస్టర్ సమావేశం జరిగింది.ఈ సందర్భంగా ఆయన నాయకులకు కార్యకర్తలకు ఎన్నికలపై దిశా నిర్దేశం చేశారు.రాష్ట్ర ప్రభుత్వం చేతగానితనం వల్ల పెన్షన్ సకాలంలో అందక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారన్నారన్నారు.రాజకీయ కక్షా సాదింపులో భాగంగానే పెన్షన్లపై వైసీపీ రాజకీయం చేసిందన్నారన్నారు.రాష్ట్ర భవిష్యత్తుకు ప్రజలందరూ ఏకమవుతున్నారన్నారు. మేధావులు,ప్రజాస్వామ్యవాదులు,ప్రజా సంఘాల నేతలు సంఘటితం కావలసిన సమయం ఆసన్నమైందన్నారు.రాష్ట్రంలో అభివృద్ధి లేక అరాచకంతో ఐదేళ్ల పాలన సాగించిన వైసీపీ ప్రభుత్వాన్ని కూకటివేళ్లతో పెకిలించేందుకు ప్రజలంతా సిద్ధమయ్యారన్నారు.అన్ని వర్గాలను సమన్వయం చేసి ఐక్యంగా ముందుకు సాగాలని తెలుగుదేశం పార్టీ నాయకులకు పిలుపునిచ్చారన్నారు.యద్దనపూడి మండలం భారీ మెజారిటీ వస్తుందన్నారు.అందరూ ఐక్యంగా పనిచేసే రికార్డులను బద్దలు చేయాలని పిలుపునిచ్చారు.రాష్ట్ర భవిష్యత్తు కోసం మన బిడ్డల భవిష్యత్తు కోసం చంద్రబాబును ముఖ్యమంత్రిగా చేయడం కోసం ప్రతి ఒక్కరు నడుం బిగించాలన్నారు. ప్రజల్లో ఉన్న చైతన్యాన్ని ఓటు హక్కుగా మార్చేందుకు ప్రతి ఒక్కరూ కంకణ బద్ధులు కావాలన్నారు. తెదేపాతోనే రాష్ట్రం భవిష్యత్తు భరోసా లభిస్తుందన్నారు.ప్రజా సంక్షేమం కోసం తెలుగుదేశం, జనసేన, బీజేపీ ఉమ్మడి ప్రభుత్వం చేపట్టనున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. రాష్ట్ర భవిష్యత్తు కోసం కూటమి అభ్యర్థులను ప్రజలు గెలిపించేందుకు నిర్ణయం తీసుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షులు నల్లపనేని రంగయ్య చౌదరి,కనపర్తి నాగేశ్వరరావు, గుదే తారకరామారావు, రావిపాటి సీతయ్య,కొరటాల వంశీకృష్ణ,కోయ సతీష్, వజ్జా సుబ్బరామయ్య, బోయపాటి సాంబశివరావు,కర్లపూడి నారాయణస్వామి, సింగ్ చంద్రశేఖర్,ఈ వాసు,సూరిశెట్టి శ్రీనివాసరావు,షేక్ బాజీ,కొండల రాయుడు,సతీష్,ఈదల అనిల్ కుమార్,నిమ్మల సాంబశివరావు,పెరవల్లి వెంకట్రావు పాల్గొన్నారు.

హెడ్ కానిస్టేబుల్ మీరావలి సేవలు ప్రశంసనీయం

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : పోలీస్ శాఖలో చేరి గత 37 సంవత్సరాల కాలంలో పోలీస్ శాఖల విశేష సేవలు అందించి పదవి విరమణ పొందిన హనుమంతునిపాడు మండల పోలీస్ స్టేషన్ నందు విధులు నిర్వహిస్తున్న ఎస్.కె నాగూర్ మీరావలి (హెచ్ సి 619) ఆదివారం హనుమంతునిపాడు మండల పోలీస్ స్టేషన్ నందు ఎస్సై పులి శివనాగరాజు ఆధ్వర్యంలో నిర్వహించిన వీడ్కోలు సభ కార్యక్రమానికి విచ్చేసిన కనిగిరి డిఎస్పీ రత్నాకరం రామరాజు హెడ్ కానిస్టేబుల్ మీరావాలికి పూలమాలవేసి శాలువాతో ఘనంగా సత్కరించడం జరిగింది. డిఎస్పీ రత్నాకరం మాట్లాడుతూ పదవి విరమణ ప్రతి ఒక్క ఉద్యోగికి తప్పదని ఉద్యోగంలో ఉన్నప్పుడు చేసిన సేవలు ఉద్యోగాణాంతరం కూడా వ్యక్తి గుర్తుండేలా మంచి పేరు ప్రఖ్యాతలు తెస్తాయన్నారు. అలానే విధి నిర్వహణలో పగలనక రాత్రినక పండగల సమయంలో కుటుంబానికి దూరంగా ఉండి విధులు నిర్వహించారన్నారు. పోలీసు ఉద్యోగ నిర్వహణలో ఎంతో నిబద్ధత అంకితభావంతో జిల్లా పోలీస్ శాఖకు అందించిన సేవలను పోలీస్ శాఖ ఎప్పటికీ గుర్తుంచు కుంటుందని సుదీర్ఘకాలం పాటు విధులు నిర్వహించి ఉత్తమ ప్రతిభ కనబరిచి సేవ పతకం, ఉత్తమ సేవ పతకం, క్యాష్ రివార్డులు, అందుకోవడం అభినందనీయమన్నారు. అలానే వారి ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలని ఇకపై కుటుంబ ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు.సుదీర్ఘ కాలం పాటు పోలీస్ శాఖలో సేవలు అందించుటకు సహాయ సహకారాలు అందించిన వారి కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో వారికి ఏ సహాయం కావాలన్నా పోలీస్ శాఖ ఎల్లవేళలా వారితో తోడుగా ఉంటుందని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కనిగిరి సీఐ దాసరి వెంకటేశ్వరరావు, కనిగిరి ఎస్సై త్యాగరాజు, హనుమంతుని పాడు ఎస్సై.పులి.శివ నాగరాజు,పీసీపల్లి ఎస్సై. రమేష్ పాల్గొన్నారు.

విద్యార్థుల సాంకేతిక అభివృద్ధికి సదస్సులు తోడ్పడతాయి

డాక్టర్ ఆర్.శారద జయలక్ష్మి దేవి

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : నేటి వ్యవసాయ విద్యార్థులకు వ్యవసాయ రంగంలోని శాస్త్ర సాంకేతికత పట్ల అవగాహన పెంపొందించుకునేందుకు అనేక అవకాశాలున్నాయని,వాటిని అనుసరించడం ద్వారా వారు ఉత్తమ ఫలితాలను సాధించాలని ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వ విద్యాలయ ఉపకులపతి డాక్టర్ ఆర్.శారద జయలక్ష్మి దేవి తెలిపారు.భవిష్యత్తు వ్యవసాయం,వ్యవసాయ శాస్త్ర సాంకేతిక రంగాల ఆలంబనగా నూతన సాంకేతిక పరిజ్ఞానం ఆవిష్కరణ దిశగా రైతుల ఆర్థిక స్థితి గతులను మెరుగుపరచడం అనే అంశంపై బాపట్ల వ్యవసాయ కళాశాలలో జరిగిన జాతీయ స్థాయి శాస్త్ర ముగింపు సాంకేతిక సదస్సు సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వనరుల అలభ్యత,వాతావరణ ప్రతికూల పరిస్థితులు తదితర ఇతర కారణాల వలన వ్యవసాయ రంగం ఎదుర్కొంటున్న సంక్షోభం,దానిని సమర్ధవంతంగా ఎదుర్కొనేందుకు గల మార్గదర్శక సూత్రాలను నిపుణులైన ఉపన్యాసకులచే విద్యార్థులకు బోధించడంలో ఈ సదస్సు విజయవంత మైందన్నారు. ఈ సదస్సు ద్వారా శిక్షణ పొందిన వివిధ రాష్ట్రాలకు చెందిన వ్యవసాయ విద్యార్థులు తాము పొందిన జ్ఞానాన్ని వ్యవసాయ రంగ ఉన్నతికై వినియోగించి అన్నదాతకు చేదోడుగా ఉండాలని కోరారు.భవిష్యత్తు తరం బాగుండాలంటే విద్యార్థులు ఈ సదస్సులో చర్చించబడిన సాంకేతికత, వ్యవసాయంలో లేజర్, జీనోమిక్స్, బయోఏజెంట్స్, కృత్రిమ మేధ విషయాలపై నేటి నుంచే దూరదృష్టితో ఆలోచించ వలసిన అవసరం ఉందని, అంతేకాకుండా ఆధునిక వ్యవసాయ పద్ధతులను ఆకళింపు చేసుకోవడం ద్వారా వ్యవసాయ జ్ఞానాన్ని సముపార్జించు కోవలసిన అవసరం ఉందన్నారు. దేశంలోని వివిధ పరిశోధన రంగ సంస్థలను సందర్శించే అవకాశాలను విద్యార్థులకు కల్పిస్తున్నామని, ఇది వారి సాంకేతిక వృద్ధికి తోడ్పడుతుందని తెలిపారు. వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ వి.శ్రీనివాసరావు స్వాగతోపన్యాసం చేస్తూ ఈ సదస్సును బాపట్ల వ్యవసాయ కళాశాలలో జరుపుకునేందుకు అవకాశమిచ్చిన ఉప కులపతి ఆయన ధన్యవాదాలు తెలియజేశారు. జాతీయ స్థాయిలో జరిగిన ఈ సదస్సు ద్వారా వ్యవసాయ విద్యార్థులు తమ జ్ఞానాన్ని పరస్పరం వ్యక్తీకరించు కోడానికి అవకాశం కల్పించిందన్నారు. పి.జి. డీన్ డాక్టర్ జి.ఏ.వి.రమణ సదస్సులో పాల్గొన్న విద్యార్థులను అభినందించారు.

గాయత్రి హెచరీస్‌కు షంఫారి సర్టిఫికేట్

విశాలాంధ్ర - బాపట్ల : గాయత్రి హెచ్చరీస్‌కు నాణ్యమైన ఉత్పత్తులను గుర్తించి షంఫారి సర్టిఫికెట్‌ను అందజేశారు.మానవ వినియోగానికి అనువైన మత్స్య ఉత్పత్తుల యొక్క అత్యుత్తమ నాణ్యత,మంచి ఆక్వాకల్చర్ పద్ధతులను అనుసరించి,ప్రపంచ వినియోగదారులకు భరోసా ఇవ్వడానికి నాణ్యమైన యాంటీబయాటిక్ రహిత రొయ్యల ఉత్పత్తులను ఉత్పత్తి చేయడంలో బాపట్ల గాయత్రి హాచెరీస్‌కి మెరైన్ ప్రొడక్ట్స్ ఎక్స్‌పోర్ట్స్ డెవలప్‌మెంట్ అథారిటీ(ఎంపీఈడిఏ)ఆక్వాకల్చర్ ఉత్పత్తుల కోసం షాంఫరి అనే సర్టిఫికేట్ ప్రధానం చేయడం జరిగింది.

శాంతిని బోధించి, మంచిని పంచేది ఇస్లాం మతం : వేగేశన

విశాలాంధ్ర - బాపట్ల : సమస్త మానవాళికి శాంతిని బోధించి, మంచిని పంచేది ఇస్లాం మతం అని నియోజకవర్గ టీడీపీ, జనసేన, బీజేపీ, కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి వేగేశన నరేంద్రవర్మ అన్నారు. నియోజకవర్గంలోని పిట్లలవానిపాలెం మండలం చందోలు ముస్లిం యువత ఆధ్వర్యంలో నిర్వహించిన ఇఫ్తార్ విందుకు నియోజకవర్గ టీడీపీ,జనసేన, బీజేపీ, కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి వేగేశన నరేంద్రవర్మ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. చందోలు మసీదులో నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ రంజాన్ మాసంలో ముస్లిం సోదరులు కఠిక ఉపవాస దీక్షలు పాటించి,తమకు ఉన్నదాంట్లో పదిమందికి పెట్టే గుణం,ఆకలి,దప్పికల విలువను తెలియజెప్పేది రంజాన్ మాసమని నరేంద్ర వర్మ అన్నారు.

పింఛన్ల పంపిణీ ప్రభుత్వ బాధ్యత

విశాలాంధ్ర-తాడేపల్లి: పింఛన్ల పంపిణీ విషయంలో లబ్ధిదారులందరికీ ఇళ్ల వద్దనే పింఛన్లు పంపిణీ చేయాలని టీడీపీ రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి దానబోయిన సుందరావు యాదవ్ కోరారు. బుధవారం తాడేపల్లి 12వ సచివాలయంలో టీడీపీ నాయకులతో కలసి వినతిపత్రం అందచేశారు. అనంతరం టీడీపీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశం లో దానబోయిన సుందరావు యాదవ్ మాట్లాడుతూ సామాజిక పింఛన్ల పంపిణీ అనేది ప్రభుత్వ బాధ్యత అని ఆ బాధ్యతను సీఎం జగన్ సక్రమంగా నిర్వహించకుండా దురుద్దేశంతో వయోవృద్ధులు, దివ్యాంగులను అవస్థల పాలు చేస్తున్నారన్నారు. ప్రభుత్వ చేతగానితనాన్ని కప్పిపుచ్చు కునేందుకు విపక్షాలపై నేపాన్ని నెట్టేస్త న్నారని దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామ న్నారు.

మిర్చి పరిశ్రమ కూలీలకు కనీస సదుపాయాలు కల్పించాలి

విశాలాంధ్ర-గుంటూరు : ఆసియా ఖండంలోనే అతి పెద్ద మిర్చి యార్డ్ గుంటూరే అని, దాని మీద ఆధారపడి కొన్ని వేల మంది జీవిస్తున్నారని, వారికి కనీస సదుపాయాలు కూడా లేవని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ, బీజేపీ, జనసేన పార్టీల ఉమ్మడి అభ్యర్థి గల్లా మాధవి ఆవే దన వ్యక్తం చేసారు. బుధవారం గుంటూరు శ్రీరామ్ నగర్‌లోని మిర్చి పరిశ్రమ కూలీలను మాధవి కలుసుకొని, వారితో మమేకమై ముచ్చటించారు. ఈ సందర్భముగా మహిళా కూలీలు తమ సమస్యలను ఏకరవుపెట్టారు. ఈ మిర్చి పరిశ్రమలో పనిచేసే వారికి 45 ఏళ్లకే గుండె పోటు వంటి సమస్యలను ఎదురుకుంటున్నారు. అనేకమందికి సొంత నివాసాలు కూడా లేవని, కూలి డబ్బులతోనే తమ కుటుంబ నడపాలంటే బ్రతుకు భారం అవుతున్నదని తెలుపగా మీకు నేను అండగా ఉంటానని మాధవి హామీనిచ్చారు.

వాహనాల తనిఖీ

విశాలాంధ్ర-పీసీపల్లి : సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో డబ్బు, మద్యం, ఓటర్లను ప్రలోభపెట్టే వస్తువుల రవాణా జరగకుండా అరికట్టేందుకే వాహనాల తనిఖీ చేపడుతున్నట్లు స్థానిక ఎస్సై టి రమేష్ బాబు తెలిపారు. బుధవారం సాయంత్రం మండలంలోని కనిగిరి కందుకూరు రహదారిలోని పెద అలవలపాడు పెట్రోల్ బంకు వద్ద వాహనాలు తనిఖీ నిర్వహించారు. ద్విచక్ర వాహనాలు, ఆటోలు, చిన్నకార్లు, వ్యానులను సమగ్రంగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ మాట్లాడుతూ ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా రూ 50వేల కంటే ఎక్కువ నగదు తీసుకువెళితే సీజ్ చేస్తామన్నారు. ఓటర్లను ప్రలోభ పెట్టేందుకు ఎటువంటి వస్తువులు తీసుకువెళ్లినా సీజ్ చేసి క్రిమినల్ కేసులు నమోదు చేస్తామన్నారు. వాహనాల తనిఖీకి వాహనదారుడు సహకరించాలని లేకుంటే చట్టపరంగా తగిన చర్యలు తీసుకుంటామని వాహనదారులు డ్రైవింగ్ లైసెన్స్ హెల్మెట్ వాహన పత్రాలు వెంట పెట్టుకోవాలన్నారు. వాహనదారుల దగ్గర నగదు ఉంటే వాటికి సంబంధించిన ఆధారాలు చూపాలని స్థానిక ఎస్సై టి రమేష్ బాబు తెలియజేశారు.

బాబు షురిటీ భవిష్యత్తు గ్యారెంటీ

విశాలాంధ్ర-త్రిపురాంతకం : మండలంలోని ఎండూరివారిపాలెం,గుట్ల ఉమ్మడివరం గ్రామాలలో బాబు షురిటీ భవిషత్ గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం యర్రగొండపాలెం తెలుగుదేశం నియోజక వర్గ ఇంచార్జి గూడూరి ఎరిక్షన్ బాబు,మండల కన్వీనర్ వలరాజు ఆధ్వర్యంలో జరిగింది. ముందుగా ఎండూరివారి పాలెంలో ఈ కార్యక్రమం నిర్వహించగా మహిళలు హారతులు ఇచ్చి ఘన స్వాగతం పలికారు. అనంతరం గడప గడపకు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ హయాంలో జరిగిన అభివృద్ధిని ప్రజలకు వివరించారు. కొన్ని రోజులలో జరగనున్న సార్వత్రిక ఎన్నికలలో ఎమ్మెల్యే అభ్యర్థి అయిన నాకు ఒక ఓటు,యం పి అభ్యర్థి మాగుంట శ్రీనివాసులు రెడ్డికి మరొక ఓటు వేసి తెలుగుదేశం పార్టీని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అన్నారు. అనంతరం ఉమ్మడి వరంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆ గ్రామస్థులు నిర్వహిస్తున్న చలివెంద్రన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు మాజీ కన్వీనర్ శ్రీనివాస రెడ్డి,కొండలు,అల్లూర్ రెడ్డి,రామిరెడ్డి, రమణ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమం కొనసాగాలంటే ఫ్యాన్‌కు ఓటు వేయండి

విశాలాంధ్ర - కర్లపాలెం : సంక్షేమ పథకాలు కొనసాగాలంటే ఫ్యాన్ గుర్తుకి ఓటు వేయాలని ఎమ్మెల్యే కోన రఘుపతి తెలిపారు. మండలంలోని పేరలి,సమ్మెటవారి పాలెం, శీలంవారిపాలెం గ్రామాల్లో మంగళవారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన గ్రామాల్లో పర్యటిస్తూ వైసీపీ ఐదేళ్ల పాలనలో అందించిన పథకాలు సంక్షేమం వివరించారు. సంక్షేమ పథకాలు కులమతాలకు పార్టీలకు వర్గాలకు అతీతంగా అందాలంటే మరోసారి జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. సంక్షేమ పథకాలు ఇంటి వద్దకే అందేలా జగన్మోహన్ రెడ్డి వాలంటీర్ వ్యవస్థను గడప వద్దకు తీసుకువచ్చి పథకాలు అందించారన్నారు. నేడు పింఛన్లందట వృద్ధులు ఎంతో ఇబ్బంది పడుతున్నారని మొన్నటి వరకు ఇంటి వద్దకే వచ్చిన పింఛన్ నేడు పింఛన్ రాక ఇబ్బంది పడుతున్న పరిస్థితి నెలకొందన్నారు.

రేపు దర్శికి టీడీపీ కూటమి అభ్యర్థి గొట్టిపాటి లక్ష్మి రాక

ఘనంగా స్వాగతం పలికేందుకు టీడీపీ, జనసేన, బీజేపీ శ్రేణులు

విశాలాంధ్ర-దర్శి : తెలుగుదేశం జనసేన బిజెపి కూటమి ఉమ్మడి అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి గురువారం సాయంత్రం నాలుగు గంటలకు దర్శిలో ప్రచారాన్ని ప్రారంభించనున్నారు. ఈ సందర్భంగా నరసరావుపేట నుండి పార్టీ శ్రేణులతో కలిసి భారీ ర్యాలీగా కోటప్పకొండ త్రికోటేశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేయించుకుంటారు. ఆ తర్వాత సింగరకొండలో పూజలు జరుగుతాయి. అనంతరం దర్శి నియోజకవర్గంలో ప్రచారానికి రానున్నారు. సాయంత్రం మూడు గంటలకు శంకరాపురం నుండి డాక్టర్ లక్ష్మి ర్యాలీ ప్రారంభమవుతుంది నాలుగు గంటలకు పులిపాడు చేరుకొని అక్కడి నుండి దర్శికి బయలుదేరి పట్టణంలో భారీ ర్యాలీ సన్నాహక ఏర్పాట్లు చురుకుగా జరిగాయి. గొట్టిపాటి లక్ష్మి రాక సందర్భంగా దర్శి నియోజకవర్గంలో ఊరూరా స్వాగతం ఆ పార్టీ శ్రేణులు ఏర్పాటు చేశారు. నియోజకవర్గంలో ర్యాలీగా బయలుదేరిన డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి దర్శి పట్టణంలో నాలుగు గంటలకు ర్యాలీ నిర్వహించి భారీ బహిరంగ సభ జరుగుతుంది. ఈ బహిరంగ సభలో దర్శి టిడిపి అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మితో పాటు ఒంగోలు ఎంపీ అభ్యర్థి మాగంటి శ్రీనివాసరెడ్డి, టిడిపి జిల్లా అధ్యక్షులు నూకసాని బాలాజీ, టిడిపి జిల్లా నాయకులు సీనియర్ నేతలు గొట్టిపాటి రవికుమార్ దామరచర్ల జనార్ధన్ స్థానిక సీనియర్ నేత మాజీ శాసనసభ్యులు నారపు శెట్టి పాపారావు దర్శి టిడిపి ఇన్చార్జ్ గోరంట్ల రవికుమార్, నగరపాలక చైర్మన్ నారపు శెట్టి పిచ్చయ్య, కొండపి శాసనసభ్యులు డోల బాల వీరాంజనేయ స్వామి తెలుగు రైతు రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాసరెడ్డి, జనసేన జిల్లా అధ్యక్షులు రియాజ్ దర్శి నియోజకవర్గ జనసేన నాయకులు బోటుకు రమేష్ బాబు, గరికపాటి వెంకట్ దర్శి నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్ మాడపాకుల శ్రీనివాసులు జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు తిండి నారాయణరెడ్డి తదితరులు ఈ సభలో పాల్గొని ప్రసంగిస్తారు. కావున నియోజకవర్గంలోని టిడిపి శ్రేణులు జనసేన నాయకులు కార్యకర్తలు బిజెపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరుకావాలని కోరారు.

ఇంటింటా ప్రచారం ప్రారంభించిన కందుల

విశాలాంధ్ర-కొనకనమిట్ల : మార్కాపురం నియోజకవర్గ టిడిపి అభ్యర్థి మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి బుధవారం మండలంలోని నాగిరెడ్డిపల్లి గ్రామంలో ఇంటింటా ప్రచారం ప్రారంభించారు. నారాయణరెడ్డి మాట్లాడుతూ టిడిపి అధినేత మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలు మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచితంగా ప్రయాణం చేసే సౌకర్యం మహాలక్ష్మి పథకం కింద సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్లు మహిళలకు ఆర్థిక భరోసా కింద మహిళలకు ఆర్థిక భరోసా కింద నెలకు 1500 రూపాయలు తల్లికి వందనం పథకం కింద ఇంటిలో ఎంతమంది చదువుకునే విద్యార్థులు ఉంటే ఒక్కొక్కరికి 15000 రూపాయలు చొప్పున అందజేయడం జరుగుతుందని రైతులకు సంవత్సరానికి 20,000 చొప్పున జమ చేయడం జరుగుతుందన్నారు రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి ఓటేసి గెలిపించాలని గారు మార్కాపురం ఎమ్మెల్యే అభ్యర్థిగా నాకు ఒంగోలు పార్లమెంటరీ అభ్యర్థిగా మా గుంట శ్రీనివాసులు రెడ్డికి ఓట్లు వేసి గెలిపించాలని అభ్యర్థించారు ఇంటింటా ప్రచారం చేసేందుకు వచ్చిన నారాయణరెడ్డికి మహిళలు పూలమాలలు వేసి ఘనంగా స్వాగతం పలికారు ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు ఎం బాబురావు ఏఎంసీ మాజీ చైర్మన్ సప్పిడి రామలింగయ్య తెలుగు యువత నాయకులు పెరికే సుక్కు దేవ్ మువ్వా కాటమరాజు జవాజి భాషపతి నాయుడు భీమాంజనేయరెడ్డి కాశిరెడ్డి వేంపాటి శ్రీకాంత్ రెడ్డి ముక్కాల శ్రీనివాసులురెడ్డి నరసింహులు టిడిపి నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు.

నీచ రాజకీయాలు చేస్తున్న వైసీపీ

వేగేశన నరేంద్ర వర్మ

విశాలాంధ్ర - బాపట్ల : గడచిన అయిదేళ్ల వైసీపీ పాలనలో ప్రజలకు చేసిన ప్రగతి గురించి చెప్పుకోవడానికి ఏం లేక,తేదేపా అధినేత చంద్రబాబు నాయుడు పెన్షన్లు రాకుండా చేస్తున్నారని వైసిపి నాయకులు ప్రజలను తప్పు దారి పట్టిస్తున్నారని, నీచపు ఓటు రాజకీయాలకు పాల్పడుతున్నారని నియోజకవర్గ టీడీపీ,జనసేన,బీజేపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి వేగేశన నరేంద్రవర్మ మండిపడ్డారు. వృద్ధులు,వికలాంగుల పెన్షన్ అడ్డు పెట్టుకొని ఇలాంటి దుష్ప్రచారాలను మానుకోవాలని ఆయన వైసీపీని హెచ్చరించారు. పెన్షనర్లు ఎలాంటి ఇబ్బందులు పడకుండా సచివాలయ సిబ్బందితో యథాతథంగా పెన్షన్ లబ్ధిదారులకు అందేలా చూడాలని జిల్లా కలెక్టర్‌కి వినతిపత్రం అందజేశారు. వాలంటీర్ వ్యవస్థకు తామేమీ వ్యతిరేకం కాదని,ఎన్నికల నియమావళిలో భాగంగా ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకే వాలంటీర్లను ఎన్నికల వరకు విధులకు దూరంగా ఉంచనుందన్నారు. వృద్ధులు,వికలాంగులు ఎండల్లో పెన్షన్ కోసం ఎలాంటి ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశ్యంతో 175 నియోజకవర్గ అసెంబ్లీ స్థానాల అభ్యర్థులతో పాటు ఎంపీ అభ్యర్థులు సైతం అందుబాటులో ఉన్న తహసిల్దార్ కార్యాలయాలు, కలెక్టర్ కార్యాలయాల్లో వినతి పత్రాలు అందిస్తున్నట్లు నరేంద్ర వర్మ అన్నారు. పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు పెన్షన్లు సజావుగా లబ్ధిదారులకు అందేలా చూడాలని ఎన్నికల కమిషనర్‌తో చీఫ్ సెక్రటరీతో స్వయంగా చెప్పారన్నారు. బాపట్ల పార్లమెంట్ టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీల కూటమి ఎంపీ అభ్యర్థి తెన్నేటి కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ పెన్షన్ ప్రక్రియను వెంటనే ప్రారంభించాలని, ఆయన డిమాండ్ చేశారు. తమ ప్రభుత్వం ఏర్పడగానే రూ.3000 ఉన్న పెన్షన్ రూ.4000 చేయడంతో పాటు మొదటి నెలనుండే లబ్ధిదారుల ఇంటికే అందిస్తామన్నారు. అనంతరం బాపట్ల పట్టణం, భీమవారిపాలెంలోని సచివాలయం వద్దకు వెళ్లి పెన్షన్‌దారులతో మాట్లాడి ప్రభుత్వం వైఫల్యాలను వారికి తెలియజేశారు.

చంద్రబాబు అధికారం చేపడితేనే రాష్ట్రానికి భవిష్యత్తు



విశాలాంధ్ర - అద్దంకి : చంద్రబాబు అధికారం చేపడితేనే రాష్ట్రానికి భవిష్యత్తు ఉంటుందని అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ అన్నారు. బుధవారం జేపంగులూరు మండలంలోని బుధవాడ గ్రామంలో 5వ రోజు ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఉమ్మడి కూటమి అభ్యర్థి గొట్టిపాటి రవికుమార్ ఇంటింటికి వెళ్లి టీడీపీ ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు. రాష్ట్రాభివృద్ధి కోసమే ఎన్డీయేతో పొత్తుపెట్టుకోవడం జరిగిందని,దోచుకోవడమే లక్ష్యంగా సాగుతున్న వైసీపీ పాలనకు చరమగీతం పాడాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అధికారంలోకి వచ్చేందుకు అనేక హామీలు ఇచ్చిన జగన్ వాటిని తుంగలోకి తొక్కి ప్రజలపై భారాలు వేశారన్నారు. జగన్ పాలనలో అన్ని వర్గాల ప్రజలు నష్టపోయారని, రైతులు, శ్రామికులు పూర్తిగా నష్టపోయారన్నారు. ఈ రాష్ట్ర పరిస్థితులు చక్కబడాలంటే టీడీపీ అధికారంలోకి రావాలని 2024 మే 13వ తేదీ జరిగే ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు.